


నేటిధాత్రి
TELUGU DAILY

# “రాజకీయ”! “చదరంగంలో” “విజేత ఎవరు”

# మల్కాజిగిరిలో బీఆర్ఎస్ హవా!






**నేటి ధాత్రి, స్టేట్‌బ్యూరో:**
మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో బీఆర్ఎస్ హవా కనిపిస్తోంది. తెలంగాణ ఉద్యమ పార్టీ కారు గుర్తు అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు లాంఛనమే అన్న ప్రచారం సాగుతోంది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మల్కాజ్‌గిరి ఓటర్లు ఒకసారి టీడీపీకి, మరోసారి కాంగ్రెస్‌కు పట్టం కట్టారు. అయితే ఈ సారి మాత్రం బీఆర్ఎస్‌వైపు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తున్నది. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులు బలంగానే ఉన్నా.. ఇద్దరూ స్థానికులు కాకపోవడం, ఇక్కడి ప్రజలకు పరిచయం లేకపోవడంతో మల్కాజిగిరిలో స్థానికుడైన ‘ఆర్ఎల్ఆర్’ గా పిలుచుకునే రాగిడి లక్ష్మారెడ్డికే మా ఓటు అంటున్నారు. దీంతో మల్కాజిగిరిలో కారు జోరు ఖాయమనే టాక్ వినిపిస్తోంది.



- కారు పార్టీ అభ్యర్థి గెలుపు లాంఛనమే..
- ప్రచారంలో దూసుకుపోతున్న ‘ఆర్ఎల్ఆర్’
- అనునిత్యం ప్రజల్లోనే ఉంటున్న ప్రజానేత
- మంటికి పోయిన ఇంటోడు ఉండాలంటున్న జనం
- స్థానికుడైన లక్ష్మారెడ్డి కే మా ఓటు అంటూ స్లోగన్స్
- స్వచ్ఛంద సేవలకు స్ఫూర్తి.. మానవతా మూర్తి వైపే మొగ్గు
- సునీతా మహేందర్?రెడ్డి, రాజేందర్ ఇద్దరూ స్థానికేతరులే..
- కాంగ్రెస్, బీజేపీ మిలాఖత్‌అయ్యారంటూ టాక్?
- పదేండ్ల కేసీఆర్ పాలనే రెఫరెండం అంటున్న ఆర్ఎల్ఆర్
- మల్కాజిగిరిపై గులాబీ జెండా ఎగరేస్తానని దీమా







## ఏడుగురు బీఆర్ఎస్‌ఎమ్మెల్యేలు..

మల్కాజ్‌గిరి లోక్‌సభ పరిధిలో 7 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఏడింటిని బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. రాష్ట్రంలో అధికారం కోల్పోయిందని కొంత మంది నాయకులు బొంతు రామ్మోహన్, భేతి సుభాష్‌రెడ్డి లాంటి కీలక నాయకులు, సెకండ్‌క్యాడర్‌కు చెందిన కొంత మంది లీడర్లు గులాబీ పార్టీని వీడినా.. ఆ ప్రభావం బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ పై పడలేదని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. లీడర్లు పార్టీని వీడి వెళ్లినా.. వారి వెంట క్యాడర్ వెళ్లలేదని భావిస్తున్నారు. దీనికితోడు ముఖ్యంగా బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి స్థానికంగా గత 25 ఏండ్లుగా ప్రజలతో కలిసి నడిచే నాయకుడిగా ఎన్నో స్వచ్ఛంద సేవలందించే నాయకుడిగా మంచి పేరు అనుభవం ఉంది. గత ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ నుంచి టికెట్ ఆశించి పార్టీలో జరిగిన కుట్రలకు భంగపడినా.. బీఆర్ఎస్ అభ్యర్థి బండారు లక్ష్మారెడ్డిని గెలిపించడంలో కీలక భూమిక పోషించారు. బీఆర్ఎస్ లో చేరిన అనతి కాలంలోనే పార్టీ విస్తరణకు , క్యాడర్‌ను పెంచడంలో ఆయన ఎంతో కృషి చేశారు. లక్ష్మారెడ్డి చేసిన సేవలను, సర్వే రిపోర్ట్, ప్రజా బలం ఆధారంగా గుర్తించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పార్టీ టికెట్ ఎంపీగా అవకాశం కల్పించారు. టికెట్ దక్కిన ‘ఆర్ఎల్ఆర్’ తనదైన శైలిలో ప్రచార పర్వంలో దూసుకుపోతున్నారు. బస్తీలు, కాలనీలలో ఓటర్లతో మమేకమవుతూ.. అమలు చేయలనే అబద్ధపు హామీలతో గద్దెనెక్కి రేవంత్ ప్రభుత్వం చేస్తున్న తప్పిదాలను ఎండగడుతున్నారు. యువత, మహిళ ఓటర్లను ఆకర్షించేలా గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సేవలను, పథకాలను , పార్టీ విధానాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లడంలో లక్ష్మారెడ్డి ముందుంటున్నారు.

## కాంగ్రెస్- బీజేపీ కుమ్మక్కైనట్లు ప్రచారం..

మల్కాజిగిరిలో అధికారంలో ఉన్న జాతీయ పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కుమ్మక్కయినట్లు విస్తృతంగా ప్రచారం జరుగుతున్నది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి వెళ్లిన రంగారెడ్డి జడ్పీ చైర్ పర్సన్, మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థి ?సునీతా మహేందర్ రెడ్డి నామ్ కే వాస్తే.. ఎన్నికల ప్రచారాన్ని చేస్తున్నారని బీజేపీ శ్రేణులే విమర్శిస్తున్నాయి. దీంతో కొందరు కాంగ్రెస్ నాయకులు కూడా బీజేపీకి సపోర్ట్ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతున్నది. దీనికి తోడు మల్కాజిగిరి కాంగ్రెస్ టికెట్ ఆశించి పార్టీలో అవమానానికి గురైన కొందరు నేతలు స్థానికేతరులైన ప్యారాచూట్ నేతలకు సహకరించమని, బీజేపీ అభ్యర్థినే గెలిపిస్తామని బహిరంగంగా చెప్తున్నట్లు తెలిసింది. బీఆర్ఎస్ అభ్యర్థి ఈ ఎన్నికల్లో విజయం సాధిస్తే.. తమకు రాజకీయ భవిష్యత్ ఉండదని మిలాఖత్ అయినట్లు తెలుస్తోంది. ఇలాగే టికెట్ ఆశించి భంగపడ్డ మరో అభ్యర్థి కూడా బీజేపీ అభ్యర్థికే మద్దతు తెలిపినట్లు తెలిసింది.

## బీఆర్ఎస్‌కు అనుకూల ట్రెండ్..

మల్కాజిగిరిలో ఎక్కడ చూసినా ట్రెండ్ బీఆర్ఎస్ కు అనుకూలంగా కనిపిస్తున్నది. 4 నెలల కాంగ్రెస్ పాలన చూస్తున్న జనం ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీయే గెలుస్తుందని మౌత్ టాక్ వినిపిస్తున్నది. కేసీఆర్ ప్రచారం మొదలు పెట్టిన తర్వాత రాష్ట్రంలో పరిస్థితి మొత్తం మారిపోయింది. అధికార కాంగ్రెస్ పార్టీ అసమర్థ విధానాలను కేసీఆర్ ఎండగడుతుండడంతో ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో తప్పుచేశామన్న భావనలోకి వెళ్లిపోతున్నారు. కేసీఆర్ ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా చేసిన బస్సు యాత్రలో ఇచ్చిన భరోసాను బీఆర్ఎస్ నేతలు చైతన్యం అవుతున్నారు. కేసీఆర్ ప్రభుత్వం పదేండ్ల పాలనకు, ప్రస్తుత కాంగ్రెస్ పాలనకు పోల్చుకుంటున్నారు. కేసీఆర్ చేసిన పథకాలు, మంచి పనులను రైతులు, మహిళల శ్రేయస్సే లక్ష్యంగా అమలు చేసిన పథకాలు గుర్తు చేసుకుంటున్నారు. రాష్ట్రాన్ని సాధించిన బీఆర్ఎస్ పార్టీని నిలబెట్టాలంటే నిలబెట్టాలన్నా, అసమర్థ కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలన్నా.. పార్లమెంట్ పరిధిలో ఎక్కువ సంఖ్యలో ఉండే కార్మికులు, కర్షకుల పాత్రే ఎక్కువంగా ఉంటుందని గుర్తు చేస్తున్నారు. అందుకే ఇప్పుడు బీఆర్ఎస్ ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల్లో ఈ వర్గాలనే లక్ష్యంగా చేసుకుని ముందుకు సాగుతున్నది.

## కలిసొచ్చే అంశాలివీ..

మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గణనీయమైన అభివృద్ధి జరిగింది. గత పదేండ్ల కాలంలో సీఎం కేసీఆర్ మెట్రో రైల్ తో పాటు ఎన్నో అభివృద్ధి పథకాలను అందించారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలోనే అభివృద్ధి బాగా జరిగిందని ప్రజలు చర్చించుకుంటున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే మల్కాజిగిరి రూపురేఖలు మారాయని అభిప్రాయపడుతున్నారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి ప్రాంతంలోనే ప్రభుత్వ కీలక కార్యాలయాలను ఏర్పాటు చేసింది. బీఆర్ఎస్?పార్టీ హయాంలో గొప్ప పనులు చేపట్టడం, రాగిడి లక్ష్మారెడ్డి ప్రజా సేవ బీఆర్ఎస్?పార్టీకి కలిసి వచ్చే అంశాలు. అంతేకాకుండా 4 నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల్లో వ్యతిరేకత షురూ అయ్యింది. ఆరు గ్యారంటీలు, ఉచిత ఆర్టీసీ బస్సులు అమలు విమర్శలకు తావిస్తున్నది. దీనికి తోడు కరెంటు సమస్య , తాగునీటి సమస్య కాంగ్రెస్?ను కష్టాల్లోకి నెట్టుతోంది. అంతేకాకుండా బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ అధికార కాంగ్రెస్ ను ఎక్కడికక్కడ ఎండగడుతుండడంతో బీఆర్ఎస్ శ్రేణులు కొత్త జోష్ తో పనిచేస్తున్నాయి.

## మల్కాజ్ గిరికి ఈటల రాజేందర్ కు ఏం సంబంధం..

“ఈటల రాజేందర్ కు మల్కాజ్ గిరికి ఏం సంబంధం.. ఆయనకు ఇక్కడ కనీసం ఓటు హక్కు ఉందా.. హుజూరాబాద్ , గజ్వేల్ లో రాజకీయం చేసి రెండు చోట్ల ఓడిపోయిండు. అక్కడ ఓడిపోయి ఇక్కడ వస్తే ఇక్కడ గెలిపించాలా ఇక్కడ బీజేపీ లీడర్లు ఎవరూ లేరా ఆయనను చాలా పెద్ద పర్సనాలిటీ అంటున్నారు ఏ లెక్కన పెద్ద పర్సనాలిటో అర్థం కావడం లేదు. ఆయన ఇక్కడ ఇల్లు కట్టుకున్నా.. అంటున్నారు. కానీ నాకు కూడా ఢిల్లీలో ఇల్లుంది. నేను అక్కడికి వెళ్లి పోటీ చేయాలా ఈటల రాజేందర్ తో ఈ విషయాలపై చర్చకు సిద్ధం.. మల్కాజిగిరి చౌరాస్తాకు వస్తారా” అని రాగిడి లక్ష్మారెడ్డి సవాల్ విసిరారు. ఏదేమైనా మల్కాజిగిరి సెగ్మెంట్ పై గులాబీ జెండా ఎగరేసి తీరుతానని ఆయన దీమా వ్యక్తం చేశారు.

# నేటిధాత్రి®

TELUGU DAILY

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం

శుక్రవారం 3-05-2024 పేజీలు : 10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 29 రూ॥ 6.00



20 YEARS ANNIVERSARY నేటిధాత్రి

## 20 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని 20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్










# దటీజ్ "కేసీఆర్" పవర్



- "కేసీఆర్" రాక...ఆ రెండు పార్టీలకు కాక!
- ఎండా కాలంలో ఆ రెండు పార్టీలకు చలి జ్వరం!
- కేసీఆర్ రాకతో పట్టుకున్న భయం!
- కేసీఆర్ ఉక్కపోతను భరించలేని దైన్యం!
- తమ ఉనికి ప్రశ్నార్థకమని రెండు పార్టీల ఆగమాగం!
- ఈసీతో నోటీసులకు ఒక్కటైన రాజకీయ విజాతి ద్వయం.
- సందిట్లో సీమాంధ్ర మీడియా సడే మియా!
- తెలంగాణ మీద సీమాంధ్ర మీడియా అక్కసు!
- తెలంగాణపై మళ్ళీ పచ్చ మీడియా చిచ్చు?
- తెలంగాణ రాజకీయాలలో అస్థిరతే ఉచ్చు?
- ఎన్నికల సంఘం అత్యుత్సాహం?-కేసీఆర్ ప్రచారంపై నిషేదం!
- ఓ కులాన్ని కించపర్చిన వ్యక్తి అసభ్యతపై కేసీఆర్ ప్రశ్నస్తే తప్పా?
- సీఎం. రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సబబా?
- మళ్లీ పచ్చ మీడియా పిచ్చి వేషాలు?
- కేసీఆర్ భాష మీద అవాకులు చెవాకులు?
- తెలంగాణలో ప్రీ పోల్ సర్వేల పేరుతో మభ్యపెట్టడాలు?
- ఇంత కాలం ముఖం లేని వాళ్లు కూడా వస్తున్నారు?
- తమ రాజకీయ అజ్ఞానాన్ని ప్రదర్శిస్తున్నారు?
- బీఆర్ఎస్ బలపడడం వారికి ఇష్టం లేదు?
- బీఆర్ఎస్ పుంజుకుంటే వారి పప్పులుడకవు?
- ఇంత కాలం కలుగులో దాక్కున్న ఎలుకలు కూడా తోకలెత్తుతున్నాయి?
- తెలంగాణ ప్రజల చైతన్యం ఒక ప్రభంజనం.. దానికి కేసీఆర్ రాజకీయం తోడైతే విశ్వరూపం.
- నమ్మించి మోసం చేసిన వారికి ఈ ఎన్నికలలో తప్పదు గుణపాఠం!


పూర్తి వార్త 10లో

నిష్పక్షపాత వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY



20 YEARS ANNIVERSARY నేటిధాత్రి

20 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని 20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్



శుక్రవారం 3-05-2024 పేజీలు : 10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 30 రూ॥ 6.00


# అదివాసులపై బీజేపీకి ప్రేమ లేదు



- పోడు భూముల పరిష్కారంలో కేసీఆర్ నిర్లక్ష్యం
- ఆదివాసీ మహిళ సుగుణకు టిక్కెట్ ఇచ్చాం
- తుమ్మిడిహట్టిని నిర్లక్ష్యం చేసిన కేసీఆర్
- టిక్కెట్ ఇవ్వకుండా సోయం బాపూరావుకు అవమానం
- రిజర్వేషన్లు ఉండాలంటే..కాంగ్రెస్ గెలవాలి
- ఆదిలాబాద్ సభలో సీఎం రేవంత్ ఉద్ఘాటన

**ఆసిఫాబాద్, నేటిధాత్రి :**
ఆదివాసులపై బీజేపీకి ప్రేమ లేదని, వారిపై వివక్ష చూపుతోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. గతంలో సోయంబాపు రావు ఎంపీగా గెలిపిస్తే బీజేపీ ఎలాంటి అభివృద్ధి ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ఆదివాసుల పట్ల బీజేపీకి ప్రేమ ఉంటే ఇక్కడి ఎంపీకి ఎందుకు మంత్రి పదవి ఇవ్వలేదని నిలదీశారు. చివరికి సోయం బాపురావుకు బీజేపీ టికెట్ ఇవ్వకుండా అవమా నించిందని ధ్వజమెత్తారు. ఆసిఫాబాద్‌లో గురువారం రేవంత్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క, ఎమ్మెల్యే బొజ్జు,

6 లో

# కాంగ్రెస్, బీజేపీ నేతల్లో దడ పుట్టించిన కేసీఆర్ బస్సు యాత్ర



**హైదరాబాద్, నేటిధాత్రి :**
బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ బస్సు యాత్ర ప్రారంభంతో కాంగ్రెస్, బీజేపీ నేతల గుండెల్లో దడ పుట్టిందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. కేసీఆర్ బస్సు యాత్రకు వస్తున్న ప్రజా స్పందనను చూసి ఆ రెండు పార్టీలు ఓర్వలేకపోతున్నాయని కేటీఆర్ మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.
సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన పరుష పదజాలం మీద ఎన్నికల సంఘానికి 8 ఫిర్యాదులు ఇచ్చాం. కానీ చర్యల్లేవు. కేసీఆర్‌ను ఉ రితీస్తాం.. లాగుల తొండలు వదులుతాం.. ముడ్డి మీద డ్రాయర్ కూడా ఉండదు.. కేసీఆర్ తల నరకండి.. కేసీఆర్ తల తెగ్గోయండి అని రేవంత్ రెడ్డి మాట్లాడారు.

6 లో

- బీజేపీ కనుసన్నల్లో కేంద్ర ఎన్నికల సంఘం నడుస్తోంది
- ప్రజల దృష్టి మరల్చేందుకే ఈ పన్నాగం..
- కేసీఆర్ సైన్యాన్ని అడ్డుకోలేరు..
- మోదీకి భయపడ్డ ఎన్నికల సంఘం
- ఫిర్యాదులు చేసినా.. ఉలుకు పలుకు లేదు..
- కేసీఆర్ గొంతు నొక్కారు..
- తెలంగాణ భవన్‌లో మీడియా సమవేశంలో మండిపడ్డ కేటీఆర్

# నేటి నుంచి యధావిధిగా గులాబీ దళపతి రోడ్ షో



**హైదరాబాద్, నేటిధాత్రి :**
బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు రోడ్‌షో శుక్రవారం నుంచి యథావిధిగా కొనసాగనున్నది. కేసీఆర్ ఎన్నికల ప్రచారం పై కేంద్ర ఎన్నికల సంఘం 48 గంటల పాటు నిషేధం విధించిన విషయం తెలిసిం దే. బుధవారం రాత్రి 8 గంటల నుంచి 48 గంటలు పాటు వర్తించేలా ఉత్తర్వులు జారీ చేసింది. నిషేధం అమలులో ఉన్న సమయంలో బహిరంగ సభలు, ప్రదర్శనలు, ర్యాలీలు, ఇంటర్వ్యూలు, రోడ్‌షోలు, మీడియాలో బహిరంగంగా మాట్లాడొద్దని సూచించింది.
అదే సమయంలో ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మాధ్యమాలు, ప్రింట్ మీడియాల ద్వారా ఎక్కడా ఎలాంటి ప్రచారం నిర్వహించకూడదని చెప్పింది. మహబూ బాబాద్ పట్టణంలో ప్రచారంలో ఉండగా ఎన్నికల సంఘం అధికారులు కేసీఆర్ బస్‌యాత్ర వద్దకు చేరుకొని ఉత్తర్వులు అందజేశారు. ఎన్నికల సంఘం సూచనల మేరకు బుధవారం రాత్రి 8 గంటలకు ముందుగానే కేసీఆర్ ముగించుకొని ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలోని నివాసానికి వెళ్లిపోయారు.
షెడ్యూల్ ప్రకారం.. మహబూబాద్‌లో రోడ్‌షో నిర్వహించి.. వరంగల్‌లో బస చేయాల్సి ఉంది. వరంగల్ నుంచి తొమ్మిదో రోజు గురువారం కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో రోడ్ షో నిర్వహించి.. వీణవంకలో బస చేయాల్సింది. ఎన్నికల సంఘం విధించిన గడువు ముగిసిన అనంతరం శుక్రవారం నుంచి కేసీఆర్ యథావిధిగా రోడ్‌షో నిర్వహించనున్నారు. శుక్రవారం 8 గంటల తర్వాత పెద్దపల్లి జిల్లా రామగుండంలో బస్‌యాత్ర కొనసాగించి.. అదే రోజు రాత్రి రామగుండంలోనే బస చేయనున్నారు. శనివారం జగిత్యాల జిల్లాలో రోడ్ నిర్వహించి.. అక్కడే బస చేస్తారు.

# క్రిశాంక్ అరెస్టు అప్రజాస్వామికం



## సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట, నేటిధాత్రి :**
బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్‌చార్జి మన్నె క్రిశాంక్ అరెస్టు అప్రజాస్వామిక మని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ప్రశ్నిస్తే అరెస్టు చేస్తారా అని నిలదీశారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి చేస్తున్న ఈ కక్ష సాధింపులకు మూల్యం చెల్లించక తప్పదని సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా హెచ్చరించారు. ఉస్మానియా యూనివర్సిటీ హాస్టళ్ల మూసివేతపై సోషల్ మీడియాలో ఫేక్ సర్క్యులర్లు ఉంచారంటూ కేసు నమోదు చేసిన పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. తన సంతకం ఫోర్జరీ చేయడంతోపాటు, ఫేక్ సర్క్యులర్ ప్రచారం చేసిన క్రిశాంక్, ఇతర బీఆర్ఎస్వీ నాయకులపై చర్యలు తీసుకోవాలని చీఫ్

6 లో



6 లో

# తల్లి పాలు తాగి రొమ్ము గుద్దినట్టుగా ఉంది

## ఇంద్రకరణ్ రెడ్డిపై బాల్క సుమన్ ధ్వజం

# నీరుగార్చిన ఫోన్ ట్యాపింగ్ కేసు

- కేసీఆర్ కుటుంబాన్ని కాపాడే యత్నం
- కేసీఆర్ పంథాలోనే సీఎం రేవంత్
- బీజేపీ నేత బండి సంజయ్ ఆరోపణలు



**హైదరాబాద్, నేటిధాత్రి :**
ఫోన్ ట్యాపింగ్ కేసును తెలంగాణ ప్రభుత్వం నీరుగార్చిందని.. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కై బీజేపీపై ఎదురుదాడి చేస్తున్నాయని బీజేపీ సీనియర్ నేత, కరీంనగర్ ఎంపి అభ్యర్థి బండి సంజయ్ ఆరోపించారు. గతంలో కేసీఆర్ మాదిరిగానే.. ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా అదే పంథాను కొనసాగిస్తున్నారన్నారు. అతిపెద్ద ఉదాహరణ ఫోన్ ట్యాపింగ్ కేసు అని స్పష్టం చేశారు. హైదరాబాద్ లోని బీజేపీ కార్యాలయంలో బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలుచేశారు. సిరిసిల్ల కేంద్రంగా ఫోన్ ట్యాపింగ్ జరిగిందని బండి సంజయ్ ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్‌పై అరెస్టులు, రిమాండ్‌లు అన్నీ జరిగాయని తెలిపారు. తీవ్రమైన ఈ కేసును నీరుగార్చేందుకు ప్రయత్నించారన్నారు. కేసీఆర్ కుటుంబాన్ని కాపాడేందుకు యత్నిస్తున్నారని చెప్పారు. ఇందులో కరీంనగర్ మంత్రి హస్తం ఉందన్నారు. అనేక ఆరోపణలపై సిట్‌లు వేయడం.. మూసివేయడం సాధారణంగా మారింది. ఇది దేశ భద్రతకు సంబంధించిన విషయం. పెద్దల ఆదేశాల మేరకే ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు రాధాకిషన్‌రావు చెప్పారు. ఇందులో నేను, రేవంత్‌రెడ్డి కూడా బాధితులమే. ఇదంతా అసెంబ్లీ ఎన్నికల నుంచి జరుగుతోంది. నా కుటుంబ సభ్యులు, సిబ్బంది ఫోన్లనూ ట్యాప్ చేశారు. ఇందులో హరీశ్‌రావు కూడా బాధితుడే. 317జీవో, టీఎస్‌పీఎస్సీ సమయంలో నన్ను అరెస్టు చేయడానికి కారణం ఫోన్ ట్యాపింగ్. దీంతో కేసీఆర్, కేటీఆర్‌కు సంబంధం ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ప్రజల ముందు వాస్తవాలను పెట్టడం లేదు. ఆ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే దీనిపై విచారణ జరిపించాలి. ఈ కేసును సీబీఐకి ఇవ్వాలి. సీబీఐకి ఇవ్వకపోతే ఈ కుంభకోణంతో హస్తం పార్టీకి సంబంధం ఉన్నట్లే' అని బండి సంజయ్ అన్నారు.
వ్యవస్థను భ్రష్టు పట్టించిన, వ్యక్తిగత స్వేచ్ఛపై దాడి చేసిన ఫోన్ ట్యాపింగ్ కేసును నీరుగార్చేందుకు యత్నిస్తున్నారని.. గతంలో డ్రగ్స్, మియాపూర్ భూములు, టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ కేసు మాదిరిగానే ఫోన్ ట్యాపింగ్ కేసును మూసివేసే కుట్ర



# బీజేపీ రిజర్వేషన్ల రద్దు ముమ్మాటికీ నిజం

## మంత్రి ఉత్తమ్ కుమార్ వెల్లడి

**సూర్యాపేట, నేటిధాత్రి :**
మళ్లీ బీజే అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా మోతెలో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి

6 లో



# తెలంగాణలో భానుడి భగభగలు

- ఛత్తీస్‌ఘడ్ నుంచి ద్రోణి విస్తరణ
- 6న అక్కడక్కడా తేలికపాటి వర్షాలు

**హైదరాబాద్, నేటిధాత్రి :**
ఎండలు మండుతున్న వేళ కొన్ని జిల్లాలకు వాతావరణ శాఖ కూల్ న్యూస్ అందించింది. ఈ నెల 6 నుంచి రాష్ట్రంలో పలు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని తెలిపింది. ఈ నెల 6వ తేదీన కరీంనగర్, భూపాలపల్లి, మలుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, వరంగల్, మహబూబాబాద్, హన్మకొండ, భువనగిరి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఏపీలోనూ భానుడి ఉగ్రరూపం చూపిస్తున్నాడు. దక్షిణ ఛత్తీస్ గఢ్ నుంచి దక్షిణ తమిళనాడు వరకూ తెలంగాణ, రాయలసీమ మీదుగా సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో ద్రోణి విస్తరించి ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ క్రమంలో గురు, శుక్రవారాల్లో ఉత్తర కోస్తా, యానాం ప్రాంతాల్లో కొన్ని చోట్ల తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని చెప్పారు. దక్షిణ కోస్తాలో శనివారం ఒకటి రెండు చోట్ల ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. రాయలసీమలో శుక్రవారం తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని అన్నారు. మరోవైపు, తిరుపతిలో గురువారం వాతావరణ ఒక్కసారిగా చల్లబడింది. ఉదయం నుంచి

6 లో

# ఎమ్మెల్సీ ఉపఎన్నికకు నోటిఫికేషన్

## 9వరకు నామినేషన్ల స్వీకరణ





**హైదరాబాద్, నేటిధాత్రి :**
వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నికకు నోటిఫికేషన్ విడుదలైంది. దీంతో నామినేషన్లు కూడా ప్రారంభమయ్యాయి. ఈ నెల 9 వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. మేరకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీచేసింది. మే 13 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉన్నది. ఈ నెల 27న పోలింగ్ నిర్వహిస్తారు. జూన్ 5న ఓట్లు లెక్కించనున్నారు. గత ఎన్నికల్లో ఎమ్మెల్సీగా విజయం సాధించిన పల్లా రాజేశ్వర్ రెడ్డి గతేడాది డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జనగామ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. దీంతో ఆమర తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. ఈనేపథ్యంలో ఖమ్మం-వరంగల్-నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గానికి ఉపఎన్నిక అనివార్యమయింది. కాగా, ఈ నియోజకవర్గం పరిధిలో 4,61,806 మంది పట్టభద్రులు ఓటర్లుగా నమోదయ్యారు. ఈ ఉపఎన్నికకు నల్లగొండ జిల్లా కలెక్టర్‌ను ఎన్నికల అధికారిగా ఈసీ నియమించింది. అభ్యర్థులు నల్లగొండ కలెక్టరేట్‌లో నామినేషన్లు సమర్పించాల్సి ఉంటుంది.

# ఎన్నికల వేళ ముమ్మరంగా తనిఖీలు

## నగరంలో భారీగా మద్యం పట్టివేత

**హైదరాబాద్, నేటిధాత్రి :** ఎన్నికల వేళ నగరంలో భారీగా మద్యం పట్టుబడింది. నగరంలోని వివిధ ప్రాంతాల్లో అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని ఎస్‌వోటీ పోలీసులు పట్టుకున్నారు. ఎన్నికల నేపథ్యంలో మద్యం సరఫరాకు చెక్ పెట్టేందుకు పోలీసులు అన్ని ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. ఇప్పటికే నిబంధనలు అతిక్రమించి అక్రమంగా తరలిస్తున్న మద్యం పోలీసులకు చిక్కింది. తాజాగా దాదాపు నాలుగు వేల లీటర్ల మద్యాన్ని ఎస్‌వోటీ పోలీసులు పట్టుకున్నారు. సైబరాబాద్ సీపీ నిర్దిష్టమైన సూచనల మేరకు సైబరాబాద్‌లోని వివిధ ప్రాంతాలలో ఎస్‌వోటీ పోలీసులు, వివిధ పోలీసు స్టేషన్ల సిబందితో కలిసి నిఘా పెట్టారు. ఈ క్రమంలో నిబంధనలు అతిక్రమించి రవాణా అవుతున్న 37 లక్షల విలువగల నాలుగువేల లీటర్స్ మద్యం పోలీసులకు చిక్కింది. మొత్తం మూడు ప్రాంతాల్లో మద్యంతో పాటు నగదును పోలీసులు పట్టుకున్నారు. బాచుపల్లి పోలీస్‌స్టేషన్ ప్రాంతంలో నిబంధనలకు వ్యతిరేకంగా తరలిస్తున్న రూ. 21,53,470 విలువగల 2597.88 లీటర్ల మద్యం పట్టుబడింది. బాచుపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పేట్ బషీరాబాద్ పీఎస్ ప్రాంతంలో నిబంధనలకు వ్యతిరేకంగా తరలిస్తున్న రూ. 15,46,340 విలువగల 1916.2 లీటర్ల మద్యాన్ని పట్టుకున్నారు. ఎస్‌వోటీ బాలానగర్ టీం, కేపీహెచ్‌బీ పోలీసులు రేడియంట్ మనీ లాజిస్టిక్ వాహనంలో నిబంధనలు అతిక్రమించి ఎటువంటి క్యూఆర్ కోడ్ లేకుండా తరలిస్తున్న రూ. 1,24,626 నగదును పోలీసులు పట్టుకున్నారు.



# అన్ని వర్గాలను ఆదుకున్నది కేసీఆర్

## అభివృద్ధి బిఆర్ఎస్‌లోనే సాధ్యం : బాజిరెడ్డి

**నిజామాబాద్, నేటిధాత్రి :**
బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాలను ఆదుకున్న ఘనత నాటి సిఎం కెసిఆర్‌దని నిజామాబాద్ బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. కానీ నాలుగు నెలలకే కాంగ్రెస్ మడత చుట్టేసిందని, అభివృద్ధి వెనక్కి పోయిందని అన్నారు. నీళ్లు, కరెంట్ ఇవ్వలేని దుస్థితిలో

6 లో

నేటిధాత్రి
జిల్లాల అనుబంధం
03-05-2024 శుక్రవారం

# ప్రజలకు అండగా ఉండే కాంగ్రెస్ పార్టీకే ఓటెయ్యండి

## ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు



బోయినిపల్లి నేటిధాత్రి:
బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి ఆధ్వర్యంలో బోయినిపల్లి మండలం కోరేం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు కు మద్దతుగా కోరేం గ్రామంలో గడపగడపకు తిరుగుతూ మరియు ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి వారి మద్దతు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ వెలిశాల రాజేందర్ రావు గుర్తు అయిన చేతి గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేయాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో కోరేం గ్రామ కాంగ్రెస్ నాయకులు ముద్దం వెంకటేష్ దండు రవి రోమాల అజయ్ నేరెళ్ల అంజయ్య లక్కే అజయ్ సంబు హిలేందర్ ఎర్రగడ్డం సంజీవరెడ్డి కల్లేపల్లి హనుమంతు పోచ మల్లు వేణు సురేష్ మహేష్ స్వామి తదితరులు పాల్గొన్నారు

# వైశ్య కార్పొరేషన్ వైస్ చైర్మన్ పదవి కోరిన నరహరి నరేష్



వనపర్తి నేటిదాత్రి:
తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ వైస్ చైర్మన్ పదవి తనకు ఇవ్వాలని వనపర్తి పట్టణ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నరహరి నరేష్ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి కాల్వ సుజాతను కోరారు తాను సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ పార్టీకి కాంగ్రెస్ సేవలంది స్తున్నా ని ఆయన ఆయన పేర్కొన్నార పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వనపర్తికి వచ్చిన ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి కల్వ సుజాత ను నరహరి నరేష్ దంపతులు కలిసి వైస్ చైర్మన్ పదవిపై సుదీర్ఘంగా చర్చిం చారు తనకు అవకాశం ఇస్తే రాష్ట్రంలో ఆర్యవైశ్యులకు ప్రభుత్వం ద్వారా రుణాలు ఇప్పించి పేద మధ్య తరగతి ఆర్యవైశ్యులను ఆదుకుంటానని హామీ ఇచ్చారు



- సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్
- పోలింగ్ సమయాల్లో వచ్చిన మార్పు పై విస్తృతంగా ప్రచారం కల్పించాలి
- అదనపు బ్యాలెట్ యూనిట్ల ఎఫ్.ఎల్.సి, ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలి
- 100 శాతం ప్రతి ఓటరుకు ఓటర్ సమాచార స్లిప్పు పంపిణీ చేయాలి
- పోలింగ్ సిబ్బందికి అవసరమైన మౌలిక వసతుల కల్పించాలి
- డబ్బు,మద్యం పంపిణీ జర్గకుండా పక్కా నిఘా ఏర్పాటు
- సి విజిల్ యాప్ ను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకుని వెళ్ళాలి
- లోక్ సభ ఎన్నికల పోలింగ్ పై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్

# లోక్ సభ ఎన్నికల నిర్వహణకు చర్యలు

రాజన్న సిరిసిల్ల, (నేటిధాత్రి):
లోక్ సభ ఎన్నికల విధులను ప్రతి ఒక్కరూ పారదర్శకంగా నిర్వహించాలని, పోటీ చేస్తున్న ప్రతి అభ్యర్థిని ఒకే తరహాలో చూడాలని సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ అన్నారు.గురువారం న్యూ ఢిల్లీ నుంచి సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ,సన్నద్ధతపై నిర్వహించిన వీడియో సమావేశంలో హైదరాబాద్ నుండి తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్ రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారు లతో కలిసి పాల్గొనగా, సమీకృత జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ మాట్లాడుతూ, పార్లమెంట్ ఎన్నికల నిర్వహిస్తున్న సమయంలో మనం పారదర్శకంగా విధులు నిర్వహించాలని, అందరినీ సమానంగా చూడాలని ఎవరి పట్ల పక్షపాతంతో వ్యవహరించడం చేయవద్దని తెలిపారు. ఎన్నికల విధులు భారత ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పక్కాగా జరగాలని, ఎక్కడ ఏ చిన్న పొరపాటు రాకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పోటీలో ఎక్కువ మంది అభ్యర్థులు ఉన్న నియోజకవర్గాలకు అదనపు బ్యాలెట్ యూనిట్లు చేరుకున్నాయని, ఈవిఎం బ్యాలెట్ యూనిట్ల ఎఫ్.ఎల్.సి, ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించాలని, హెూమ్ ఓటింగ్ ప్రక్రియను నిబంధనల ప్రకారం మే 8 నాటికి పూర్తి చేయాలని, హెూమ్ ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ ఓట్ల వివరాలను పోస్టల్ బ్యాలెట్ ఓట్ల వివరాలను పోటీలో ఉన్న అభ్యర్థులకు తెలియజేయాలని ఆయన సూచించారు. లోక్ సభ ఎన్నికల పోలింగ్ కంటే ముందుగానే 100% ఓటర్ సమాచార స్లిప్పులు ప్రతి ఒక్క ఓటర్ కు అందేలా చర్యలు తీసుకోవాలని, పోలింగ్ కేంద్రం లొకేషన్ ఓటర్లకు తెలిసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్షన్ కేంద్రం వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి అవసరమైన ఆహారం, బాత్ రూం , ఇతర వసతులు కల్పించాలని అన్నారు. సకాలంలో పోలింగ్ ప్రారంభం కావాలని, పోలింగ్ కంటే ముందు మాకు పోల్ నిర్వహించాలని, పోలింగ్ సిబ్బందికి పూర్తిస్థాయిలో అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. సెక్టార్ అధికారులు విజయవంతంగా పోలింగ్ నిర్వహించడంలో కీలక పాత్ర పోషిస్తారని, ఈవీఎం యంత్రాలు పనిచేయని పక్షంలో నూతన ఈవిఎం యంత్రం ఏర్పాటు చేసే సమయంలో పాటించాల్సిన నిబంధనలపై సెక్టర్ అధికారులకు పూర్తిస్థాయిలో శిక్షణ అందజేయాలని తెలిపారు. పోలింగ్ రోజున జిల్లా కేంద్రాలలో నిపుణులైన అధికారుల చే కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల కోసం సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. పోలింగ్ దగ్గరవుతున్న సమయంలో డబ్బు మద్యం వంటి ప్రలోభాలు చూపించు ఓటరులను లోభర్చుకునే ప్రమాదం ఉందని, డబ్బు మద్యం పంపిణీ జరగకుండా పటిష్ట నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయాలని, సి విజిల్ యాప్ వినియోగం పై ప్రజలు విశిష్ట ప్రచారం కల్పించాలని అన్నారు. పోలింగ్ సమయాలలో కేంద్ర ఎన్నికల కమిషన్ మార్పులు చేసిందని ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, ఈ అంశం పై విస్తృత ప్రచారం కల్పించాలని, పోలింగ్ శాతం పెరిగే ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. పోలింగ్ కు 48 గంటల ముందు ఎన్నికల ప్రచార ప్రక్రియ ఆగిపోతుందని , సైలెన్స్ పీరియడ్ లో ఎటువంటి డబ్బు మద్యం పంపిణీ జరగకుండా చర్యలు తీసుకోవాలని, ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, స్టాటిక్ సర్వేలన్స్ బృందాలు, వీడియో సర్వేలెన్స్ బృందాలు, అకౌంటింగ్ బృందాలు , పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ డబ్బు మద్యం పంపిణీ కాకుండా చూడాలని అన్నారు. లోక్ సభ ఎన్నికలు సజావుగా నిర్వహించాలని, పోలింగ్ నిర్వహణ పట్ల సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారాలు జరిగే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని, క్షేత్రస్థాయిలో వచ్చే చిన్న చిన్న ఇబ్బందులను ఎప్పటికప్పుడు అధిగమిస్తూ ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇప్పటివరకు 3 లక్షల 20 వేల 341 మంది ఓటర్లకు (67.76%) ఓటర్ సమాచార స్లిప్పులు పంపిణీ చేశామని, పోలింగ్ కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని, జిల్లావ్యాప్తంగా మొత్తం 277 పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్, 197 పోలింగ్ కేంద్రాల బయట సిసి కేమేరాలు ఏర్పాటు చేశామని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే 2457 సిబ్బంది కోసం వేములవాడ అసెంబ్లీ సెగ్మెంట్ లో నూతన గ్రంథాలయ భవనం(తాసిల్దార్ కార్యాలయం ప్రాంగణంలో ) సిరిసిల్ల అసెంబ్లీ సెగ్మెంట్ లో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ,గీతానగర్ లో ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలను, పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూములను ఏర్పాటు చేశామని అన్నారు. 744 మంది హెూం ఓటింగ్ లో పాల్గొంటున్నారని, మే 3 నుంచి మే 5 వరకు హెూం ఓటింగ్ పూర్తి చేసేందుకు 19 బృందాలను ఏర్పాటు చేశామని, హెూం ఓటింగ్ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు చేస్తున్నామని, ఎన్నికలలో డబ్బు మద్యం ప్రభావం రాకుండా అప్రమత్తంగా ఎన్నికలలో డబ్బు మద్యం ప్రభావం రాకుండా అప్రమత్తంగా తనిఖీలు నిర్వహిస్తూ నివారణ చర్యలు చేపట్టామని అన్నారు. సి విజల్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని, జిల్లాలో పారదర్శకంగా ఎన్నికల నిర్వహించేందుకు సన్నద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్, అదనపు కలెక్టర్లు పి.గౌతమి, కీమ్యా నాయక్ , వేములవాడ అర్.డి. ఓ. రాజేశ్వర్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ స్కీముల పార్టీ

- 16 కోట్ల రూపాయలు బ్యాంకుకు ఎగనామం
- జర్నలిస్టుల దగ్గర డబ్బులు వసూలు చేసిన ఘనత
- ఎన్ని కోట్ల రూపాయలు తీసుకోని సిరిసిల్లలో పోటీ చేశావు
- రాణి రుద్రమదేవి పై మండిపడ్డ కాంగ్రెస్ నాయకులు




సిరిసిల్ల, (నేటిధాత్రి):
రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు కాముని వనిత ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కాముని వనిత, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు వెలుముల స్వరూప మాట్లాడుతూ నిన్నటి రోజున పొన్నం ప్రభాకర్ గురించి అనుచిత వ్యాఖ్యలు చేసిన రాణి రుద్రమదేవి పైన తీవ్రంగా ధ్వజమెత్తారు. ఐదు కోట్ల రూపాయలు గంగుల కమలాకర్ దగ్గర తీసుకొని హుస్నాబాద్ లో పోటీ చేశారని నోటికి వచ్చినట్టుగా మాట్లాడడం సరికాదని హెచ్చరించారు. ఆధారాలు లేకుండా ఎది పడితే అది మాట్లాడం సరికాదని అన్నారు. 16 కోట్ల రూపాయలు బ్యాంకుకు ఎగనామం పెట్టిన ఘనత రాణి రుద్రమదేవికి ఉందని తెలిపారు. జర్నలిస్టుల దగ్గర డబ్బులు వసూలు చేసిన ఘనత నీకే ఉందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ స్కామ్ ల పార్టీ కాదు స్కీముల పార్టీ గుర్తుపెట్టుకోనని అన్నారు. అంతేకాకుండా ఎక్కడినుండో వచ్చి సిరిసిల్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పోటీ చేశావు మీరెన్ని కోట్ల రూపాయలు తీసుకొని పోటీ చేశారని అన్నారు. తెలంగాణ పార్టీ పెట్టి ఆస్తులు రాయించుకున్న ఘనత మీదేనని అన్నారు. పొన్నం ప్రభాకర్ కరీంనగర్ ఎంపీగా గెలిచి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎక్కడైనా ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి అర్హత ఉన్నటువంటి వ్యక్తి అన్నారు. ఖబర్దార్ రాణి రుద్రమదేవి ఇంకోసారి నోటికి వచ్చినట్టు మాట్లాడితే తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు. ఇట్టి కార్యక్రమంలో కాముని వనిత మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు, వెలుముల స్వరూప పట్టణ కాంగ్రెస్ అధ్యక్షురాలు, అరుణ ప్రధాన కార్యదర్శి, రోజా ఉపాధ్యక్షురాలు, జయలక్ష్మి వార్డు అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు.

# రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటాం

- ఎల్బీనగర్? ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్?రెడ్డి



నేటి ధాత్రి, హైదరాబాద్?:
రాబోయే మల్కాజిగిరి పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్? అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ఎల్బీనగర్ ?ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్?రెడ్డి అన్నారు. గురువారం ఎల్బీనగర్? నియోజకవర్గంలోని ఆయా కాలనీల్లో బీఆర్ఎస్? అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధీర్?రెడ్డి మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్ధానాలు చేసి గద్దెనెక్కిన తరువాత ప్రజా సమస్యలు గాలికి వదిలేసిందని దుయ్యబట్టారు. ప్రజలు ఇప్పుడు మార్పు కోరుకుంటున్నారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేయాలని పిలుపునిచ్చారు.

# మార్కెట్ యార్డు లో గోదాములు పరిశీలిస్తున్న కలెక్టర్



వనపర్తి నేటిదాత్రి:
చిట్యాల మార్కెట్ యార్డులో గోదాంలో పరిశీలిస్తున్న సాధారణ పరిశీలకులు రుచేశ్ జైవన్షి,జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్.అధికారులు ఉన్నారు

# అరుణమ్మ హామీ మోదీ గ్యారంటీ



మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి:
మహబూబ్ నగర్ జిల్లాకి స్మార్ట్ సిటీ హెూదాని తీసుకువచ్చి అత్యున్నతమైన మౌలిక సదుపాయాలతో పట్టణాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రయత్నిస్తానని పాలమూరు బిజెపి పార్లమెంటు అభ్యర్థి డీకే అరుణమ్మ అన్నారు. కేంద్రం నుంచి ప్రత్యేక నిధులు రాబట్టి నారాయణపేట,మక్తల్, షాద్ నగర్, జడ్చర్ల,దేవరకద్ర,కోడంగల్ మున్సిపాలిటీల అభివృద్ధికి ఆమె కృషి చేస్తామన్నారు. పాలమూరు పార్లమెంట్ నియోజకవర్గంలో కేంద్ర ప్రభుత్వం సహకారంతో హైదరాబాద్ బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ త్వరగా పూర్తి చేయడంతో పాటు నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని, షాద్నగర్ మెగా మల్టీ మెడల్ లాజిస్టిక్ పార్కును ఏర్పాటు చేయించి స్థానిక యువతకు పరోక్షంముగాను, ప్రత్యక్షంగా ఉపాధి అవకాశాలు కల్పించడానికి ప్రయత్నిస్తామన్నారు. వికారాబాద్ నుండి కృష్ణ రైల్వే లైన్ త్వరగా పూర్తి చేయించడం తో పాటు తరచుగా వికారాబాద్ కోడంగల్ నారాయణపేట మక్తల్ నుండి రైచూర్ వైపు తాము పంటల ఉత్పత్తుల్ని అమ్ముకోవడానికి వెళ్లే రైతులకు, ప్రజలకు ప్రయాణ సదుపాయాలు అందిస్తామన్నారు. హైదరాబాదు నుండి షాద్నగర్ వరకు ఎంఎంటిఎస్ విస్తరించేలా చేస్తామన్నారు. హైదరాబాదు నుండి తిరుపతికి మహబూబ్నగర్ మీదుగా కొత్త వందేమాతరం రైలు తీసుకురావడానికి నా వంతు కృషి చేస్తామన్నారు. వన్ స్టేషన్ వన్ ప్రోడక్ట్ స్కీమ్ లో భాగంగా నారాయణపేట చీరలు గద్వాల్ చీరలు మామిడిపల్లి సంబంధించిన ఉత్పత్తులకు సరైన మార్కెట్ మరియు బ్రాండింగ్ కల్పించి చేనేత కార్మికులకు రైతులకు లబ్ధి పొందేలా చేస్తామన్నారు. పాలమూరు పార్లమెంటు పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి ఆర్ యు బి, మరియు రోడ్డు నిర్మించడానికి నిధులు తీసుకువచ్చి జడ్చర్ల మీదుగా ఇప్పటికే ఉన్న ఫోర్ లైన్స్ బెంగళూరు టు హైదరాబాద్ ఎన్ హెచ్ 44 హైవే ను అవసరం ఉన్న మేరకు విస్తరించడానికి కృషి చేస్తామన్నారు.

### ఆయుష్మాన్ మహబూబ్ నగర్

పారిశ్రామిక కార్మికులకి ఆరోగ్య సదుపాయాలు కల్పించడంతోపాటు మహబూబ్నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో కొత్త ఈఎస్ఐ హాస్పిటల్ ని ఏర్పాటు చేయించడంతో పాటు మహబూబ్నగర్ పార్లమెంటు నియోజకవర్గం ప్రాంతంలో ప్రజలందరికీ మందులు అందుబాటు ధరలు పొందేందుకు మందులపై తమ వ్యాయాయాన్ని తగ్గించే విధంగా ప్రధానమంత్రి జనౌషధి కేంద్రాల నెట్వర్క్ ని విస్తరింప చేయడానికి ప్రాధ్యానంత చూపిస్తామన్నారు. ప్రతి ఒక్కరు కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య/ ఇన్సూరెన్స్ పథకాలు ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమాల నుండి లబ్ధి పొందే విధంగా డోర్ – డోర్ ప్రమేషన్ చేయిస్తామన్నారు. ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలు అఫ్ గ్రేడ్ చేయడంలో అత్యాధునిక సౌకర్యాలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు కొత్త ఆసుపత్రులు క్లినిక్ ఏర్పాటు చేయిస్తామని తెలిపారు.

### యువశక్తి మహబూబ్ నగర్..

జాతీయంగా ప్రఖ్యాతి చెందిన కేంద్ర విద్యా సంస్థలు ఐఐటి, ఎన్ఐటి, పాలమూరులో ఏర్పాటు చేయడం పాలమూరు పార్లమెంట్ నియోజకవర్గంలో అన్ని జిల్లాల్లో సైనిక్ పాఠశాలల, కేంద్రీయ విద్యాలయం, జవహర్ నవోదయ పాఠశాలను ఏర్పాటు చేయించి యువతకు శిక్షణ ఇచ్చేందుకు పాలమూరు మెగా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేయటం పిఎంకెయూవై సంకల్స్, ఉడాన్, లాంటి వాటి నుంచి ప్రతి ఒక్కరు లబ్ధి పొందేలా చేకూరుస్తామన్నారు. పాలమూరు పార్లమెంటు పరిధిలో ఉపాధి లేని యువతను గుర్తించి తగ్గిన నైపుణ్య శిక్షణను అందించి ఉపాధి కల్పించే విధంగా రోజ్ గార్, మేళలను నిర్వహించి ఉపాధి కల్పించడం,యువతను క్రీడలో రాణించే విధంగా శిక్షణను అందించి వారికి మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో చిన్న పెద్ద క్రీడ మైదానాలను ఏర్పాటు చేసి కే లో ఇండియా కార్యక్రమం ద్వారా క్రీడా స్ఫూర్తితో భారతదేశం యొక్క ఒలింపిక్స్ గోల్డ్ క్యస్ట్ మిషన్ కు కృషి చేసే విధంగా పాఠశాలలో మరియు కళాశాలలలో యువతకు విద్యార్థులకు అవగాహన కల్పిస్తామన్నారు.

### క్లీన్ గ్రీన్ స్వచ్ఛ మహబూబ్ నగర్

మ్యాన్యువల్ స్కవింగ్ నిర్మూలన పరిశుభ్రత పరిమాణాల గురించి అవగాహన కార్యక్రమంలో నిర్వహించి పాలమూరు పార్లమెంట్ నియోజకవర్గంలో ఘన వ్యర్థాల నిర్వహణకు మెరుగుపరచడం గ్రీన్ పాలమూరుగా చేయడానికి ఏకో క్లబ్ ను ఏర్పాటు చేసి మొక్కలు నాటి గ్రీన్ సిటీగా చేస్తామన్నారు.

### మేక్ ఇన్ మహబూబ్ నగర్

మేక్ ఇన్ ఇండియా పథకం ప్రేరణతో పాలమూరు పార్లమెంట్ నియోజకవర్గంలో కంపెనీలు ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు, వ్యాపార అవకాశాలు అన్ని వర్గాల ప్రజలకు సమానంగా కల్పించడం ప్రధానమంత్రి మెగా ఇంటిగ్రేటెడ్ టెక్స్ టైల్ ఏర్పాటుచేసి వ్యవసాయాన్ని లాభసాడిగా మార్చడానికి ఫుడ్ ప్రోసెసింగ్ పరిశ్రమలను స్థాపించడం ప్రాసెసింగ్ ఫుడ్ చైన్ క్లస్టర్ ఏర్పాటుచేసి జి ఓ ఐ, యొక్క ప్రొడక్షన్, పి ఎల్ ఐ, వంటి పథకాల ద్వారా తయారీ రంగంలో పెట్టుబడులు ఆకర్షించి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు.

### డిజిటల్ మహబూబ్ నగర్

పాలమూరు నియోజకవర్గంలో డిజిటల్ మౌలిక సదుపాయాలను ప్రోత్సహించి విద్యా, ఆరోగ్యం, వ్యవసాయం ఇతర రంగాల నుండి ప్రతి ఒక్కరు లబ్ధి పొందే విధంగా ప్రతి గ్రామంలో అందరికీ 5జి నెట్వర్క్ అందుబాటులో ఉండే విధంగా ఐటీ రంగంలో నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తిగా యువతని ఏర్పాటు చేయడానికి పరిశోధనతో అభివృద్ధి కోసం ఐఐటి, హైదరాబాద్ బిట్స్, పిలాని, పాలమూరు విశ్వవిద్యాలయం వంటి విద్యా సంస్థలతో భాగ్యస్వామ్యం నెలకొల్పటం చేస్తామన్నారు.

### ఆధ్యాత్మిక మహబూబ్ నగర్ .

పర్యాటక మంత్రిత్వ శాఖ సహకారంతో కురుమూర్తి దేవాలయం, (దేవరకద్ర) మనికేశ్వరి దేవాలయం ( నారాయణపేట) శ్రీ చెన్నకేశవ దేవాలయం( జడ్చర్ల ) శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం (మన్నెంకొండ ) ఆలయాలను అభివృద్ధి చేయించి పాలమూరు పార్లమెంటు నియోజకవర్గం లోని ముఖ్యమైన ఆలయ పూజారులు అందరికీ( ధూప దీప నైవేద్యం ) స్కీంలను వర్తింపజేసి పాలమూరు పార్లమెంటు నియోజకవర్గం లో పాఠశాలల విద్యార్థులకు ఆధ్యాత్మిక విద్యను ప్రవేశపెట్టి అందరికీ అవగాహన కార్యక్రమం కల్పించడంతో కృషి చేస్తామని తెలిపారు.

# పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ కి ఎమ్మార్పీఎస్ మద్దతు

- పెద్దపెల్లి పార్లమెంట్ ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ కొంద్ర శంకర్ మాదిగ



ఎండపల్లి, నేటిధాత్రి:
పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ కి ఎమ్మార్పీఎస్ మద్దతు అని పెద్దపల్లి పార్లమెంట్ ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ కొంద్ర శంకర్ మాదిగ ప్రెస్ మీట్ లో సమావేశం ఏర్పాటు చేసి తెలిపారు,మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గౌరవ మేడి పాపయ్య మాదిగ ఆదేశం మేరకు పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ కి మద్దతు తెలుపుతున్నామని, బారి మెజారిటీతో గెలిపించాలని పిలుపునిస్తున్నాం అని తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి సభ్యులు కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరుతున్నాం అని గడిచిన పది సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ మాదిగలను మోసం చేసి వంచనకు గురి చేసింది. అని,మరో వైపు మనువాద బిజెపి పార్టీ దళిత వ్యతిరేక పార్టీ ఈ రెండు పార్టీలను ఓడించి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని పిలుపునిచ్చారు మాదిగ దండోరా ఉద్యమ లక్ష్యం ఏబిసిడి వర్గీకరణ అంశంలో బిజెపి పార్టీ అధికారం వచ్చిన వంద రోజుల్లో వర్గీకరణ చేస్తామని మోసం చేసి మళ్ళీ వర్గీకరణ పేరుతో ఓట్లు అడుగుతున్నారు అని,బిజెపి పార్టీని ఓడించాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో లింగం పల్లి లక్ష్మణ్ మాదిగ ధర్మపురి నియోజక వర్గ ఇంఛార్జి కొట్టెపెల్లి దుర్గ ప్రసాద్ మాదిగ శనిగరం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

# బైక్ అదుపుతప్పి యువకుడు దుర్మరణం



**చందుర్తి, నేటిధాత్రి:** చందుర్తి మండలం జోగపూర్ ఆమ్లెట్ గుడిపేట ప్రధాన రహదారిపై గల కల్వర్టు కు ఢీకొని యువకుడు అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు మామిడిపల్లి గ్రామానికి చెందిన సిందే అభిలాష్ అనే 24 సంవత్సరాల యువకుడు పోచమ్మ బోనాల పండుగకు వచ్చి బైక్ పై వెళ్తుండగా బైక్ అదుపుతప్పి కల్వర్టుకు ఢీకొనడంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో మామిడిపల్లి గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి..

# మండల కేంద్రంలో ఇంటింటా ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి :** తంగళ్ళపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా సేవాదళ్ అధ్యక్షులు మొర రాజు ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థి వెలి చాలా రాజేందర్ రావుని గెలిపించాలని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటా వెళ్లి ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పార్టీ ప్రతిపాదించిన అభ్యర్థిని అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా కోరారు ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మచ్చ శ్రీనివాస్ చుక్క శేఖర్ సామల గణేష్ నేరెళ్ల నర్సింగం గౌడ్ సుద్దాల కర్ణాకర్ రంగు అంజయ్య ప్రశాంత్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 50 సంవత్సరాలకే వృద్ధాప్య పెన్షన్ 10000 వేలు ఇవ్వాలి



**వనపర్తి, నేటిధాత్రి :** బీతెలంగాణ రాష్ట్రంలో 50 సంవత్సరాలు నిండిన వారికి వృద్ధాప్య పింఛన్ ఇవ్వాలని తెలంగాణ దళిత రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు గంధం సుమన్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజల తరఫున విజ్ఞప్తి చేశారు ప్రతినెల పదివేల చొప్పున ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు రాష్ట్రంలో 33 జిల్లాలో 50 సంవత్సరాలు నిండిన బీద ప్రజలు చాలామంది ఉన్నారని అట్టి వారికి వెంటనే 10000 పెన్షన్ మంజూరు చేయాలని ఆయన కోరారు.

# మండలంలో బీజేపీ ఆధ్వర్యంలో ప్రచారం

**తంగళ్ళపల్లి, నేటిధాత్రి :** తంగళ్ళపల్లి మండలం అంకుసాపూర్ గ్రామంలో 183. 184 ఆధ్వర్యంలో బిజెపి ప్రచారం ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఇంటింటా ప్రచారం చేస్తూ దేశంలో మోడీ ఉండాలని అలాగే కరీంనగర్‌లో పోటీ చేస్తున్న పార్లమెంటు అభ్యర్థి బండి సంజయ్‌ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మోడీ ప్రభుత్వంలో ఉండాలని అలాంటప్పుడే మన దేశం సురక్షితంగా ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేస్తూ మండలంలోని ప్రజలు పువ్వు గుర్తు మీద



ఓటు వేసి బిజెపిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఇట్టి కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు తిరుపతి బాల మల్లేశం శక్తి కేంద్ర ఇన్చార్జి సిరిసిల్ల వంశి కంకణాల రాములు బాపురెడ్డి కొమురయ్య మల్లేశం మధు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యుల అభివృద్ధి కొరకు 1000 కోట్లు అవసరం

## కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత

**వనపర్తి, నేటిధాత్రి :** తెలంగాణ రాష్ట్రంలో ఆర్యవైశ్యుల అభివృద్ధి సంక్షేమం కొరకు 1000 కోట్లు నిధులు అవసరం ఉన్నదని ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి కల్వ సుజాత అన్నారు వనపర్తి పట్టణంలో ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి మండపంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో పేద మధ్యతరగతి ఆర్యవైశ్యులు చాలామంది ఉన్నారని వారికి అన్ని విధాల కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందని ఆర్యవైశ్య కార్పొరేషన్ కు 1000 కోట్లు బడ్జెట్ అవసరం ఉన్నదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోయి ఆర్యవైశ్యులను ఆదుకుంటామని చెప్పారు. వనపర్తి ఎమ్మెల్యే తూడిమేగా రెడ్డి మాట్లాడుతూ వనపర్తి లో కిరాణం వ్యాపారులకు ఏ ఆపద వచ్చిన ఆదుకుంటానని హామీ ఇచ్చారు నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డా మల్లు రవిని అత్యధిక మెజార్టీతో ఓట్లు వేసి గెలిపించాలని ఆర్యవైశ్యులను కిరాణం వ్యాపారులను ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి కాల్వ సుజాత



తుడి మెగా రెడ్డి కోరారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి నాగ బం ది యాదగిరి ప్రత్యేక ఆహ్వానితులు గోనూరు యాదగిరి గుప్తా వనపర్తి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షు కల్వ రాజయ్య ప్రధాన ప్రధాన కార్యదర్శి దాచా లక్ష్మీనారాయణ పట్టణ అధ్యక్షులు ఆకుతోట దేవరాజ్ మహిళ సంఘం అధ్యక్షురాలు కలకొండ భాగ్యలక్ష్మి వర్తక సంగం అధ్యక్షులు పాలాది సుమన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్ ఎల్ ఎన్ రమేష్ నరహరి నరేష్ కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు కిరాణం వ్యాపారులు జిల్లా పట్టణ ఆర్యవైశ్యులు పాల్గొన్నారు ఈసందర్భంగా ఆర్యవైశ్యులు మాట్లాడుతూ రాష్ట్రంలో కార్పొరేషన్ పదవులు వనపర్తి జిల్లా ఆర్యవైశ్యుల కేటాయించాలని కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి కల్వ సుజాతకు విజ్ఞప్తి చేశారు.

# వినోద్ కుమార్ గెలుపుకై ఇంటింటా ప్రచారం

**తంగళ్ళపల్లి, నేటిధాత్రి :** తంగళ్ళపల్లి మండలం టెక్స్టైల్ పార్క్ ఇందిరమ్మ కాలనీలో బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్అభ్యర్థి వినోద్ కుమార్ గెలుపుకై ఇంటింటా ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన ఎంపీగా ఉన్నప్పుడు అనేక అభివృద్ధి కార్యక్రమా లు చేపట్టి తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని అతనిని గెలిపిస్తే ఇంకా మన కరీంనగర్ ఎంతో అభివృద్ధి చెందుతుందని ఈ సందర్భంగా తెలియ జేస్తూ అటువంటి నాయకుని కారు గుర్తుపై



ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు ఇట్టి కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోరిక బలరాం నాయక్ ముమ్మరంగా ఎన్నికల ప్రచారం

## భద్రాచలం నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు

**భద్రాచలం, నేటిధాత్రి :** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాచలం నియోజకవర్గం,భద్రాచలం పట్టణ కేంద్రంలో కొత్త ఎల్ఐసి ఆఫీసు రోడ్ లో మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ విజయాన్ని కోరుతూ మాజీ గ్రంథాలయ చైర్మన్ బోగాలు శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో నిర్వహిస్తున్నటువంటి ఎన్నికల ప్రచారంలో నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకటరావు ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ , టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్ పాల్గొని కాంగ్రెస్ పార్టీ యొక్క హామీలను వివరిస్తూ ప్రచారం ముందుకు సాగించారు. ప్రచారంలో భాగంగా ప్రజలతో భద్రాచల శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ గత ప్రభుత్వ వైఫల్యం వల్ల నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడిందని, నియోజకవర్గ ప్రజలు అభివృద్ధి కోరుకుంటున్నారు కాబట్టే ఓటు వేసి గెలిపించాలని, అధికార కాంగ్రెస్ పార్టీతోనే భద్రాచల నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమవుతుందని గ్రహించి,నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపించేందుకే కాంగ్రెస్ పార్టీలో చేరానని.ప్రజలందరూ కూడా ఎంపీ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్న పోరిక బలరాం నాయక్‌ని అత్యధిక మెజారిటీతో గెలిపించడం ద్వారా కేంద్రం నుంచి వచ్చే ఎంపీ నిధులు, రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే ఎమ్మెల్యే నిధుల ద్వారా భద్రాచల నియోజకవర్గాన్ని సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుంది కాబట్టి,కాంగ్రెస్ పార్టీ ఎన్నికల గుర్తు అస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. అనంతరం బలరాం నాయక్ ప్రజలతో మాట్లాడుతూ గత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో నేను కేంద్ర మంత్రిగా ఉన్న టైంలోనే భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి బాటలో ముందుకు సాగిందని, నియోజకవర్గంలోని చుట్టూ చివరి ప్రాంతాలకు రోడ్లు,కాల్వర్టులు, బ్రిడ్జిలు, నియోజకవర్గ ప్రజలకు ఉపయోగపడేటువంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను ఆ టైంలో చేపట్టడం జరిగిందని. తర్వాత వచ్చిన ఎంపీలు ఎవరు కూడా భద్రాచల నియోజకవర్గంపై చిత్తశుద్ధితో



పనిచేయలేదని, దాని ద్వారా భద్రాచల నియోజకవర్గంలో పదేళ్ల కాలంలో అభివృద్ధిజడ అనేది ఎక్కడా కూడా కనపడలేదని వాపోయారు. ఈ నెల 13వ తారీకు జరగబోవు పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నటువంటి నా ఎన్నికల గుర్తు హస్తం గుర్తు, ఈవీఎం బాక్స్ పై సీరియల్ నెంబర్ నాలుగులో ఉన్న హస్తం గుర్తుపై ఓటు వేసి నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించి పార్లమెంటుకు వెళ్లే విధంగా ప్రజలు ఆశీర్వదించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ ఎన్నికల ప్రచారంలో టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెల నరేష్, కాంగ్రెస్ నాయకులు బోలిసెట్టి రంగారావు, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు రాసముల రాము, అన్నేం రామిరెడ్డి, ఎం ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, షాబీర్ భాష, ఎండి నవాబ్, మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు వసంతాల రాజేశ్వరి, మకర కాంగ్రెస్ నాయకులు తుమ్మల రాణి, రూపా దేవి,పద్మప్రియ, కట్ట కళ్యాణి, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బండి సంజయ్ భారీ మెజారీటితో గెలిపించాలి

## కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణి

**వీణవంక (కరీంనగర్ జిల్లా), నేటిధాత్రి:** వీణవంక మండల పరిధిలోని కొండ పాక గ్రామంలో ప్రచారంలో భాగంగా మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం వంద రోజుల పని చేసే కూలీలను కలిసి మోడీ చేసిన సంక్షేమ పథకాలు అభివృద్ధి గురించి వివరించడం జరిగింది. వారు ఆల్రెడీ బిజేపీ బండి సంజయ్ కే మా ఓటు మేము రోజు అదే మాట్లాడుకుంటున్నాం అని చెప్పారు. కమలం పువ్వు గుర్తుకే మన ఓటు నినాదం చేసి గెలిపిస్తామని అన్నారు.ఈ పది సంవత్సరాలలో అవినీతి రహిత పాలన నరేంద్ర మోడీ సాధ్యమైంది. కరీంనగర్ కు బండి సంజయ్ మద్దతు అని చెప్పినారు. ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ



చేశారు. ఈ కార్యక్రమంలో 97,98 వ బూత్ అధ్యక్షులు ఈదునూరి కుమార్, చిట్టి మల్ల హరిబాబు, దాట్ల వీరస్వామి కొలుగూరి రమేష్, మూగల సంపత్, కాటు కొమురవెల్లి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి మనిషి జీవితంలో బాల్యం ఓ మధురమైన జ్ఞాపకం

## మరణించిన స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం.

**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి :** ప్రతీ మనిషి జీవితంలో బాల్యం ఓ మధురమైన జ్ఞాపకం.. అందులోనూ టెన్త్ ఎప్పటికీ గుర్తుండిపోయే దశ. ఈ దశలో మన జీవితంలోకి వచ్చిన స్నేహితులు మనపై ఎలాంటి ప్రభావం చూపుతారో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఒక్కోసారి మన జీవితాంతం తోడుండే బెస్ట్ ఫ్రెండ్స్ కూడా ఇక్కడినుంచే మొదలవుతారు. మనకు అవసరం ఉన్నపుడు.. లేదా మనం ఆపదలో ఉన్నపుడు ఆదుకోవాటానికి కూడా ఈ ఫ్రెండ్షిప్ సహాయపడుతూ ఉంటారు. తాజాగా, మరణించిన ఓ మిత్రుడికి టెన్త్ ఫ్రెండ్స్ అండగా నిలిచారు. ఈ సంఘటన తెలంగాణలోని మహబూబ్ నగర్ జిల్లా నవాబుపేట మండలంలోని యన్మన్ గండ్ల గ్రామంలో చోటుచేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళితే యన్మన్ గండ్ల గ్రామానికి చెందిన కొనింటి సంతోష్ కుమార్ గత కొన్ని రోజుల క్రితం అనారోగ్య కారణాలవల్ల మరణించడం జరిగింది. ఇక, కొన్నింటి సంతోష్



కుమార్ మరణించిన వార్త అతడి టెన్త్ క్లాస్‌మేట్స్ దృష్టికి వెళ్లింది. 2010/2011 యన్మన్ గండ్లలో కొన్నింటి సంతోష్ కుమార్ టెన్త్ పూర్తి చేయగా. ఆ టెన్త్ క్లాస్‌మేట్స్ మొత్తం వాట్సాప్ గ్రూపులో ఒకరితో ఒకరు టచ్‌లో ఉన్నారు. ఆ వాట్సాప్ గ్రూపులోనే కొన్నింటి సంతోష్ కుమార్‌కు ఆర్థిక సాయంపై చర్చ జరిగింది. తలా కొంత డబ్బు పోగు చేసి తమ మిత్రుడి కుటుంబాన్ని ఆదుకోవాలని వారు నిర్ణయించారు. వారికి తోచిన విధంగా కొన్ని డబ్బును పోగేసి వారి కుటుంబానికి అందించారు. అది చిన్న మొత్తమే అయినా, అతడి కుటుంబానికి టెన్త్ క్లాస్‌మేట్స్ చేసిన పనిపై సర్వత్రా ప్రశంసల జల్లు కురుస్తోంది. మరి, మిత్రుడి కుటుంబానికి చేసిన సాయానికి ఈ టెన్త్ క్లాస్‌మేట్స్ వారి సంతోషాన్ని వ్యక్తం చేశారు. 2010/2011 బ్యాచ్‌కు సంబంధించిన స్నేహితులు ఆపదలో ఉంటే ఎల్లవేళలా మేము న్నామని మనోధైర్యాన్ని పంచారు.

# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం : పుప్పాల దీపక్ పటేల్

**గణపురం, నేటిధాత్రి :** గణపురం మండల కేంద్రానికి చెందిన అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబానికి పుప్పాల దీపక్ పటేల్ ఆధ్వర్యంలో చిన్ననాటి స్నేహితుడు ఈనాడు విలేకరి తాళ్లపల్లి రామకృష్ణ మృతి చెంది నాడు కావున మిత్రుల తిరుణహరి శశిధర్, ఇమ్మడి సునీల్,లింగంపల్లి చందర్ రావు, అనుముల మల్లయ్య, సంధ్య, లావణ్య విడిదినేని శంకర్ సహాయంతో పదివేల రూపాయలు మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు.



# భారీ మెజార్టీతో గెలిపించి గులాబీ జెండా ఎగురవేద్దాం



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి :** తంగళ్ళపల్లి మండలం అంకుసాపూర్ గ్రామంలో రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ అభ్యర్థి వినోద్ కుమార్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ వినోద్ కుమార్ కి మద్దతుగా ఉపాధి హామీ పని వద్దకు వెళ్లి మహిళలతో మాట్లాడి కారు గుర్తుకే ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థిస్తూ ప్రచారం చేయడం జరిగింది రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించి కరీంనగర్ అభివృద్ధి పథంలో ముందుండాలని కోరడం జరిగింది ఆయన ఎంపీగా ఉన్న సమయంలో నియోజకవర్గంలో చేసినటువంటి అభివృద్ధి పనులే ఆయననుగెలిపిస్తాయని రాష్ట్రంలో బిజెపి కాంగ్రెస్ చేస్తున్న ప్రచారాన్ని ప్రజలను నమ్మబోరని ప్రజలకు రెండు పార్టీలపై వ్యతిరేకత వస్తుందని ఈ సందర్భంగా తెలియ జేశారు ఇట్టి కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ బండి దేవదాస్ వైస్ చైర్మన్ వెంకటరమణారెడ్డి ఎంపిటిసి కుంటయ్య గ్రామ శాఖ అధ్యక్షులు తుమ్మల కనకయ్య కొయ్యడ నాంపల్లి మిట్టపల్లి జవహర్ రెడ్డి అడ్డగట్ల భాస్కర్ కురుమ రాజు బాలయ్య పరశురాములు ఎల్లయ్య గ్రామస్తులుతదితరులు ప్రచారంలో పాల్గొన్నారు

# రాజ్యాంగ వ్యతిరేక పార్టీలను ఓడించాలి

➢ప్రజాస్వామ్యాన్ని,రాజ్యాంగాన్ని కాపాడాలి

➢కరీంనగర్ ఓటరు మహాశయులకు ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థి విజ్ఞప్తి

**వీణవంక (కరీంనగర్ జిల్లా), నేటిధాత్రి:** వీణవంక కరీంనగర్ జిల్లాలో మండలాలలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ,మైనార్టీలైన సబ్బండ కులాల తరపున ఉన్న ఏకైక పార్టీ ధర్మసమాజ్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి చిలువేరు,శ్రీకాంత్ గారి చెప్పుల గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని సబ్బండ కులాలకు తెలుపుతూ,కర పత్రాల ఆవిష్కరణ చేసి ఈ సందర్భంగా వారు మాట్లాడతూ...ధర్మస మాజ్ పార్టీకి ఎన్నికల కమిషన్ చెప్పుల గుర్తు కేటాయించిందని ఆ గుర్తుకు ఓటు వేసి కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థిని గెలిపించాలని వీణవంక మండల,వివిధ గ్రామాల ఓటరు మహాశయులను విజ్ఞప్తి చేశారు. బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీ పార్టీలన్నీ బీసీ, ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ వర్గాలకు వ్యతిరేకమని భారత రాజ్యాంగాన్ని నిర్మూ లించడానికి అవి కుట్ర పన్నుతున్నాయని ఆరోపించారు. భారత రాజ్యాంగ రక్షణ పార్టీగా ధర్మసమాజ్ పార్టీ అనేక పోరాటాలు చేస్తుందని పేర్కొన్నారు. ఇప్పటి వరకు అగ్రకులాల పార్టీల అభ్యర్థులే



కరీంనగర్ పార్లమెంటుకు ఎన్నిక కావడం జరుగుతుందనీ,ఇకనైనా కరీంనగర్ ప్రజలు,యువత మేల్కొని,బడుగు,బలహీన వర్గాల బహుజన బిడ్డ చిలువేరు, శ్రీకాంత్ గారి చెప్పుల గుర్తుకు ఓటు వేసి పార్లమెంట్ కు పంపాలని తెలిపారు. ఇప్పటిదాక రెడ్డి వెలమ కులస్తులు మాత్రమే ఆ పార్లమెంటును శాసిస్తున్నారని అవి 10శాతం లేని ఈ వర్గాలకు ఎందుకు ఓటేయాలని అన్నారు. 90% ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ వర్గాల పార్టీ ప్రతినిధి చిలువేరు,శ్రీకాంత్ గారినే గెలిపించుకుందామని మరోసారి కోరారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బలిపీఠం ఎక్కింది బీసీ, ఎస్సీ, ఎస్టీలైతే లబ్ధి పొందింది కేవలం రెడ్డి వెలుమ లని ఆరోపించారు. రెడ్డి వెలుమలకు రాజకీయ చరమగీతం పాడి అనగారిన వర్గాలకు అధికారాన్ని అందించడానికి ధర్మ సమాజ్ పార్టీ పనిచేస్తుందన్నారు. చెప్పుల గుర్తుకు ఓటు వేసి ధర్మసమాజ్ పార్టీ అభ్యర్థి చిలు వేరు, శ్రీకాంత్ నే గెలిపించాలని మరోసారి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాకేష్, మండల బాధ్యులు సదానందం, రవికిరణ్, రాజేష్, కుమార్,సమ్మయ్య, ప్రశాంత్, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటాం

## ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

**నేటిధాత్రి, హైదరాబాద్ :** రాబోయే మల్కాజిగిరి పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్? అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. గురువారం ఎల్బీనగర్ నియోజకవర్గంలోని ఆయా కాలనీల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలు చేసి గద్దెనెక్కిన తరువాత ప్రజా సమస్యలు గాలికి వదిలేసిందని దుయ్యబట్టారు. ప్రజలు



ఇప్పుడు మార్పు కోరుకుంటున్నారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేయాలని పిలుపునిచ్చారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా వైద్యాధికారి

**ఎండపల్లి, నేటిధాత్రి :** ఎండపల్లి మండలం అంబారిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ పి శ్రీధర్ సందర్శించారు,ఈ సందర్శనలో భాగంగా ఆరోగ్య కేంద్రానికి సంబంధించినటువంటి అన్ని రికార్డులను పరిశీలించడం జరిగింది, మరియు వేసవి కాలంలో మరియు రానున్న రోజుల్లో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన పేషెంట్లకు మరియు సిబ్బందికి.తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ లవ కుమార్,వైద్య ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.



# ఆరూరి రమేష్ గెలుపుకై ఇంటింటి ప్రచారం

## బీజేపీ భూపాలపల్లి అర్బన్ అధ్యక్షుడు సామల మధుసూదన్



**భూపాలపల్లి, నేటిధాత్రి :** భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డు 31వ రెడ్డి కాలనీలో బిజెపి పార్టీ భూపాలపల్లి అర్బన్ ప్రధాన కార్యదర్శి తుమ్మేటి రామ్ రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ ఎంపీ అభ్యర్థి ఆరూరి రమేష్ ను గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది ఈ ప్రచారానికి ముఖ్యఅతిథిగా అర్బన్ అధ్యక్షులు సామల మధుసూదన్ రెడ్డి హాజరైవారు మాట్లాడుతూ ఏ ఇంటికెళ్లిన అన్ని వర్గాల ప్రజలు కమలం గుర్తుకే ఓటు వేస్తామని దేశంలో మూడోసారి మోడీ ప్రధాని అవుతారని చెప్తా ఉన్నారని అన్నారు ఎందుకంటే దేశంలో చూసుకున్నట్లయితే పేద మధ్యతరగతి అన్ని వర్గాల ప్రజలు ఈరోజు స్వేచ్ఛగా జీవనం కొనసాగిస్తున్నారు దొంగతనాలు లేవు దోపిడీ లేవు మత మతకల్లో హాలు లేవు బాంబు బ్లాస్టింగ్ లేవు ఈ పది సంవత్సరాలు చూసుకున్నట్లయితే గత ప్రభుత్వాల కంటే ప్రజల బాగు కోరే ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రభుత్వం అని ప్రజలందరూ అంటున్నారు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఎన్నో కుంభకోణాలు ఎన్నో బాంబు బ్లాస్టింగ్లు ఎన్నో దొంగతనాలు దోపిడీలు జరిగేవి మరి ఏ ఒక్కరోజు కూడా ప్రజల గురించి ఆలోచిం చని కాంగ్రెస్ పార్టీ అని అన్నారు ముచ్చటగా మూడోసారి నరేంద్ర మోడీ 400కు పై సీట్లతో మళ్లీ ప్రధాని ఐతాడు అన్నారు ప్రజలందరూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి ఆరూరి రమేష్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని మధుసూదన్ రెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు సబ్బాని నారాయణ బానోతు రవి నాయక్ గిట్ల రాజి రెడ్డి భీమన్న వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఆధ్వర్యంలో యోగా శిక్షణ



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి :** తంగళ్ళపల్లి మండల కేంద్రంలో గల తెలంగాణ ట్రైబల్ వెల్ఫర్ రెసిడెన్షియల్ ఆధ్వర్యంలో గత 40 రోజులుగా 40 గంటల యోగ శిక్ష నిర్వహించడం జరిగిందని ఇందులో శారీరక మానసిక వికాసానికి ఉపయోగపడే ఆసనాలు ఆహారం నీరు తీసుకునే విధానం గురించి వివరించారని ఇందులో మనస్సు బుద్ధి వికసించడానికి ఆసనాలు ధ్యానం నేర్చుకున్నారని ముఖ్యంగా మహిళలు ఎదుర్కొంటున్న పిసిఓడి పొత్తికడుపుల సమస్యలను నివారించుకోవడానికి యోగా శిక్షణ ఎంతో చక్కగా ఉపయోగపడుతుందని ఈ శిక్షణ ద్వారా శరీరం తేలిక అవుతుందని ఆయాసం ఉపశమనం పొందుతూ మంచి నిద్ర ఉంటుందని అనవసరమైన ఆలోచనలు ఒత్తిడి ఉండదని మనసు ప్రశాంతంగా ఉంటుందని ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు శ్రద్ధగా వింటారని జ్ఞాపకశక్తి చురుకుదనం పెరుగుతుందని చక్కటి జీవన విధానం అర్థమవుతుందని తెలియజేశారు ముగింపు కార్యక్రమంలో 80 మంది విద్యార్థునులు పాల్గొన్నారు ఈ సందర్భంగా యోగా శిక్షణ శిబిరంలో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీమతి రజిని అధ్యాపక బృందం యోగ శిక్షకులు ఆర్ఎస్ వైఎస్ సెక్రెటరీ ఉప్పుల శ్రీనివాస్ రాజన్న సిరిసిల్ల మెగా అసోసియేషన్ పాల్గొన్నారు.

# మరో 200 మంది ఉద్యోగులను తొలగించిన గూగుల్!




**న్యూఢిల్లీ, నేటిధాత్రి:** టెక్ దిగ్గజం, ప్రముఖ సెర్చ్ఇంజిన్ గూగుల్‌లో ఉద్యోగుల తొలగింపు కొనసాగుతున్నది. కాస్ట్ కటింగ్ పేరుతో పైథాన్ టీమ్ మొత్తాన్ని ఎత్తేసిన గూగుల్ తాజాగా సుమారు 200 మందిపై వేటువేసింది. వీరంతా కోర్ టీమ్‌లో సభ్యులని, గత నెల 25కు ముందే వీరందరిని తొలగించినట్లు ఓ నివేదిక పేర్కొంది.

వీరిలో కాలిఫోర్నియా, సన్నీవేల్‌లోని ఆఫీసుల్లోని ఇంజినీరింగ్ విభాగానికి చెందిన ఉద్యోగులు కూడా ఉన్నారని తెలిపింది. అమెరికా వెలుపల చౌకగా ఉద్యోగులు లభిస్తుండటంతో ఈ పోజిషన్లను భారత్, మెక్సికోకు బదిలీ చేయనున్నట్లు సమాచారం. ఇప్పటికే పైథాన్, ఫ్లట్టర్, డార్ట్‌లపై పనిచేసే బృందాల్లోని చాలా మంది ఉద్యోగులను గూగుల్ కం పెనీ తొలగించింది. వారికి కంపెనీలోనే ఇతర ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకొనే అవకాశం కల్పించామని గూగుల్ అధికార ప్రతినిధి ఒకరు పేర్కొన్నారు. కాగా, ప్రపంచవ్యాప్తంగా దిగ్గజ టెక్ కంపెనీల్లో ఉద్యోగాల కోతల పర్వం కొనసాగుతున్నది. ఈ ఏడాది ఇప్పటి వరకు టెక్ రంగంలో ఉద్యోగాల కోల్పోయిన వారి సంఖ్య 70 వేలు దాటింది. ఉద్యోగులను తీసేసిన సంస్థల జాబితాలో టెక్ దిగ్గజాలైన గూగుల్‌తోపాటు అమెజాన్, యాపిల్, ఇంటెల్, టెస్లా వంటి సంస్థలు ఉన్నాయి. ఎలాన్ మస్క్‌కు చెందిన కార్ల తయారీ సంస్థ టెస్లా పలు విభాగాల్లోని వేలాది మంది ఉద్యోగులపై వేటు వేసింది. అమ్మకాలు తగ్గిన నేపథ్యంలో ఖర్చులను అదుపులో ఉంచుకోనేందుకు ప్రపంచవ్యాప్తంగా 10 శాతం ఉద్యోగులను తొలగించాలన్న లక్ష్యంలో భాగంగా ఈ చర్య చేపట్టిందని సంబంధిత వర్గాలు తెలిపాయి. యాపిల్‌లో స్పెషల్ ప్రాజెక్టు గ్రూపులోని 614 మంది ఫైర్ అయ్యారు. వీరిలో కొంత మంది ప్రస్తుతం రద్దయిన సెల్ఫ్-డ్రైవింగ్ కారు ప్రాజెక్టుకు చెందిన వారు. క్లౌడ్ కంప్యూటింగ్ డివిజన్‌లో అమెజాన్ వందలాది మందిని తొలగించింది. ఎడ్యుటెక్ కంపెనీ బైజూస్ దాదాపు 500 మందిపై వేటు వేసింది. ఇంకా ఇంటెల్, ఓలా క్యాబ్స్, హెల్తిఫై, టెలినార్ వంటి సంస్థలు గణనీయ సంఖ్యలో ఉద్యోగాలు తొలగింపు చేపట్టాయి.

# ఇజ్రాయెల్-పాలస్తీనా వివాదంపై మరోసారి వైఖరి స్పష్టం చేసిన భారత్



**ఇజ్రాయెల్, నేటిధాత్రి:** పాలస్తీనా వివాదంపై భారత్ వైఖరిని ఐక్యరాజ్యసమితిలో భారత శాశ్వత ప్రతినిధి రుచిరా కాంబోజ్ మరోసారి స్పష్టం చేశారు. రెండు దేశాల సిద్ధాంతం మాత్రమే ఈ మధ్య వివాదాన్ని పరిష్కరించగలదని, అప్పుడే పాలస్తీనా ప్రజలు సురక్షితమైన సరిహద్దులతో స్వేచ్ఛగా జీవించగలుగుతారన్నారు. అదే సమయంలో ఇజ్రాయెల్ భద్రతా సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. ఐక్యరాజ్యసమితి సభ్యత్వం కోసం పాలస్తీనా చేస్తున్న డిమాండ్‌కు భారత్ మద్దతు తెలిపింది. గత నెలలో అమెరికా ఈ పాలస్తీనా డిమాండ్‌ను వ్యతిరేకించిన విషయం తెలిసిందే. ఐక్యరాజ్యసమితిలో పాలస్తీనా సభ్యత్వంపై తగిన సమయంలో పునరాలోచన జరుగుతుందని, ఐక్యరాజ్యసమితిలో సభ్యత్వం కోసం పాలస్తీనా చేస్తున్న ప్రయత్నానికి మద్దతు ఉంటుందని రుచిరా కాంబోజ్ తెలిపారు. 1974 సంవత్సరంలో పాలస్తీనా ప్రజల ఏకైక, చట్టబద్ధమైన ప్రతినిధిగా పాలస్తీనా లిబరేషన్ ఆర్గనైజేషన్‌ను గుర్తించిన మొదటి అరబ్యేతర దేశం భారతదేశం కావడం గమనార్హం. 1988లో భారతదేశం పాలస్తీనాను ప్రత్యేక దేశంగా గుర్తించింది. బుధవారం ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలో రుచిరా కాంబోజ్ మాట్లాడుతూ ఇజ్రాయెల్, పాలస్తీనా మధ్య ప్రత్యక్షంగా, అర్థవంతమైన చర్చలు జరగాలన్నారు. రెండు దేశాల సూత్రంపై ఇరు దేశాలు పనిచేయాలని భారత నాయకత్వం పదేపదే నొక్కి చెబుతుందన్నారు. అప్పుడే శాంతి స్థాపన జరుగుతుందన్నారు. ఈ దిశగా నేరుగా శాంతి చర్చలను పునఃప్రారంభించాలని ఇరు దేశాలకు భారత్ సూచించింది.

# దుబాయిలో మళ్లీ భారీ వర్షాలు విమాన సర్వీసులు రద్దు



**దుబాయి, నేటిధాత్రి:** దుబాయిలో మళ్లీ భారీ వర్షాలు కురిశాయి. గత నెలలో కురిసిన కుండపోత వానను మరువకముందే.. మరోసారి దుబాయిని వర్షాలు ముంచెత్తడంతో జనజీవనం స్తంభించిపోయింది. అంతేకాదు రవాణా సౌకర్యానికి తీవ్ర ఆటంకం కలిగింది. దుబాయి నుంచి ఇతర దేశాలకు వెళ్లే విమాన సర్వీసులను రద్దు చేశారు. పలు విమానాలను దారి మళ్లించారు. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గురువారం తెల్లవారుజామున 3 గంటల నుంచి భారీ వర్షాలు కురిసినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. ఈదురు గాలులు కూడా బలంగా వీచినట్లు పేర్కొంది. ఇక మే 3వ తేదీ వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దుబాయి వాతావరణ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. అత్యవసర పరిస్థితుల్లో బయటకు వచ్చే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. అబుదాబిలోని పలు ప్రాంతాల్లో వర్షపు నీరు నిలిచిపోయింది. బలమైన ఈదురుగాలులకు విద్యుత్ స్తంభాలు, చెట్లు నేలకొరిగాయి. గత నెలలో కురిసిన వర్షాలు దుబాయిని ముంచెత్తిన సంగతి తెలిసిందే. ఏప్రిల్ 14, 15 తేదీల్లో భారీ వర్షాలు కురిశాయి. 1949 నుంచి ఇప్పటి వరకు అంతటి భారీ వర్షం కురవలేదని దుబాయి అధికారులు వెల్లడించారు. భారీ వర్షాలకు పలువురు మృతి చెందిన సంగతి తెలిసిందే.

# 140 మిలియన్ల మైళ్ల దూరం నుంచి భూమికి చేరిన లేజర్ సందేశం



**న్యూఢిల్లీ, నేటిధాత్రి:** సుదూర అంతరిక్షం నుంచి అమెరికన్ స్పేస్ ఏజెన్సీకి లేజర్ సిగ్నల్(%ఝుంవతీ వీవంయిఖ్స్త్రవ%) అందింది. సుమారు 140 మిలియన్ల మైళ్ల దూరం నుంచి ఆ సిగ్నల్ వచ్చింది. రోదసిలోకి నాసా పంపిన సైకీ 16 వ్యోమనౌక నుంచి ఆ లేజర్ సంకేతం అందినట్లు తేలింది. గత ఏడాది అక్టోబర్‌లో సైకీ 16 స్పేస్‌క్రాఫ్ట్‌ను నాసా ప్రయోగించింది. ఆస్టరాయిడ్ లక్ష్యంగా దాన్ని ప్రయోగించారు. దీనిలో భాగంగానే ఆ స్పేస్‌క్రాఫ్ట్‌కు సైకీ పేరు పెట్టారు. మార్స్, జ్యూపిటర్ గ్రహాల మధ్య ఆ గ్రహశకలం ఉన్నట్లు శాస్త్రవేత్తలు చెబుతున్నారు. సైకీ స్పేస్‌క్రాఫ్ట్‌లో డీప్ స్పేస్ ఆప్టికల్ కమ్యూనికేషన్స్ సిస్టమ్ ఉన్నది. దీని ద్వారా లేజర్ కమ్యూనికేషన్స్ చేపడుతారు. ప్రస్తుతం ఉన్న రేడియో తరంగాల కన్నా.. ఈ లేజర్ కమ్యూనికేషన్ వేగవంతంగా వెళుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. సైకీ స్పేస్‌క్రాఫ్ట్‌లో ఉన్న లేజర్ కమ్యూనికేషన్స్ సుమారు 140 మిలియన్ల మైళ్ల దూరం నుంచి డేటాను ట్రాన్స్‌మిట్ చేసింది. భూమికి, సూర్యుడి మధ్య ఉన్న దూరానికి ఇది 1.5 రెట్లు ఎక్కువ ఈ లేజర్ డేటా గురించి ప్రాజెక్టు ఆపరేషన్స్ అధిపతి మీరా శ్రీనివాసన్ మాట్లాడారు. ఏప్రిల్ 8వ తేదీన 10 నిమిషాల లేజర్ డేటాను డౌన్‌లింక్ చేసినట్లు ఆయన వెల్లడించారు. ప్రస్తుతం ఉన్న సంప్రదాయ పద్ధతుల కన్నా లేజర్ కమ్యూనికేషన్స్ ఉత్తమంగా పనిచేస్తుందా లేదా అన్న కోణంలో స్టడీ చేపట్టినట్లు చెప్పారు. ఏప్రిల్ 8వ తేదీన సైకీ స్పేస్‌క్రాఫ్ట్ 25 ఎంబీపీఎస్ వేగంతో డేటాను ట్రాన్స్‌మిట్ చేసినట్లు తేలింది.

# గోవాలో గెలుపెవరిది?

- రెండు సీట్లు.. రెండు పార్టీలు
- బీజేపీ కాంగ్రెస్ మధ్య పోటీ
- గత ఎన్నికల్లో చెరో స్థానం
- మోదీ చరిష్మాపైనే బీజేపీ భారం
- ప్రభుత్వ వ్యతిరేకతపై కాంగ్రెస్ ఆశలు





**పనాజీ, నేటిధాత్రి:** సార్వత్రిక ఎన్నికల్లో గోవా ప్రజల తీర్పుపై ఆసక్తి నెలకొన్నది. ఇక్కడ బీజేపీ %-% కాంగ్రెస్ మధ్య హోరాహోరీ పోరు నడుస్తున్నది. ఉన్నది రెండు స్థానాలే అయినా రెండు పార్టీలూ గోవాను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. గత ఎన్నికల్లో నార్త్ గోవా స్థానంలో బీజేపీ గెలవగా, సౌత్ గోవాను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ఈసారి రెండు స్థానాలపై రెండు పార్టీలూ కన్నేశాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉన్న వ్యతిరేకత తమకు కలిసొస్తుందని కాంగ్రెస్ నమ్మకంగా ఉండగా, ప్రధాని మోదీ చరిష్మాతో ఈసారి రెండు సీట్లూ తమవేనని

**బీజేపీ భరోసా పెట్టుకున్నది.**

త్తర గోవా స్థానం నుంచి బీజేపీ తరపున మరోసారి సిట్టింగ్ ఎంపీ, కేంద్రమంత్రి శ్రీపాద్ నాయక్ పోటీ చేస్తుండగా, కాంగ్రెస్ తరపున రమాకాంత్ ఖలప్ పోటీ చేస్తున్నారు. ఇక్కడి నుంచి శ్రీపాద్ నాయక్ ఇప్పటికే ఐదుసార్లు ఎంపీగా విజయం సాధించారు. 1999 నుంచి ఆయనే ఎంపీగా ఉన్నారు. ఆరోసారి కూడా విజయంపై ఆయన ధీమాగా ఉన్నారు. ఆయనకు రమాకాంత్ ఖలప్ గట్టి పోటీ ఇస్తున్నారు. రెవల్యూషనరీ గోవన్స్ పార్టీ(ఆర్జీపీ) తరపున పోటీ చేస్తున్న ఎమ్మెల్యే మనోజ్ పరాబ్ కూడా భారీగానే ఓట్లు సాధించే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. దక్షిణ గోవాలో గత ఎన్నికల్లో కాంగ్రెస్ స్వల్ప మెజారిటీతో విజయం సాధించింది. ఈ సారి ఇక్కడ బీజేపీ తరపున వ్యాపారవేత్త పల్లవి డెంపో పోటీ చేస్తుండగా, కాంగ్రెస్ తరపున మాజీ నేవి అధికారి కెప్టెన్ విరియాటో ఫెర్నాండేజ్ పోటీ చేస్తున్నారు. ఇద్దరి మధ్య తీవ్ర పోటీ ఉన్నది.

## హోరాహోరీ పోరు

కేంద్ర ప్రభుత్వంతో పాటు గోవాలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వంపై వ్యతిరేకత, హామీలు నిలబెట్టుకోకపోవడంతో ప్రజల్లోని అసంతృప్తి తమకు కలిసొస్తుందని, రెండు స్థానాలను కైవసం చేసుకుంటామని కాంగ్రెస్ నమ్మకంగా ఉంది. గోవా ఫార్వర్డ్ పార్టీ, ఆమ్ ఆద్మీ పార్టీతో స్నేహం కూడా కాంగ్రెస్‌కు కలిసొచ్చే అవకాశం ఉంది. అయితే, రెవల్యూషనరీ గోవన్స్ పార్టీ చీల్చే ఓట్ల ప్రభావం కాంగ్రెస్ విజయావకాశాలకు నష్టం చేయవచ్చని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇక, బీజేపీ పూర్తిగా మోదీ చరిష్మాపైనే ఆధారపడింది. సర్వేలు కూడా గోవాలో బీజేపీ %-% కాంగ్రెస్ మధ్య హోరాహోరీ పోరు ఉన్నదని చెప్తున్నాయి.

# హ్యారీపోటర్ కోటపై రష్యా దాడి.. ఐదుగురు మృతి



**దేస్క్, నేటిధాత్రి:** ఉక్రెయిన్‌లో హ్యారీపోటర్ కోటపై రష్యా క్షిపణి దాడిచేసింది. పోర్టు సిటీగా పేరొందిన ఒడెస్సాలోని ఈ అందమైన కోట వాస్తవానికి ఒక విద్యా సంస్థ అయినప్పటికీ దానిని హ్యారీపోటర్ కోటగా వ్యవహరిస్తారు. స్కాటిష్ నిర్మాణ శైలిలో ఉన్న ఈ భవనం లక్ష్యంగా రష్యా జరిపిన ఈ దాడిలో ఐదుగురు మృతి చెందగా, 32 మంది గాయపడినట్టు ఉక్రెయిన్ అధికారులు తెలిపారు. వీరిలో ఇద్దరు చిన్నారులు, ఒక గర్భిణీ ఉన్నారు. ఈ దాడితో చుట్టుపక్కల 20 నివాస భవనాలు దెబ్బతిన్నాయి. హ్యారీపోటర్ కోటలో మంటలు ఎగసిపడుతున్న దృశ్యాలు వైరల్ అయ్యాయి. ఇస్కందర్-ఎం-బాలిస్టిక్ క్షిపణిపై క్లస్టర్ వార్‌హెడ్ అమర్చి ఈ దాడి జరిపినట్టు ఉక్రెయిన్ నేవీ అధికారి ఒకరు తెలిపారు. క్షిపణి దాడితో శకలాలు దాదాపు 1.5 కిలోమీటర్ల దూరం వరకు పడినట్టు ఆయన చెప్పారు. పౌరులను హతమార్చడానికే రష్యా ఈ ఆయుధాన్ని ప్రయోగించినట్టు అధికారులు ఆరోపించారు.

# ఉక్రేనియన్ సైన్యంపై కెమికల్ వెపన్స్ ప్రయోగం..!

**రష్యా, నేటిధాత్రి:** ఉక్రెయిన్ మధ్య యుద్ధం కొనసాగుతోంది. మరోవైపు అంతర్జాతీయ రసాయన ఆయుధాల నిషేధాన్ని రష్యా ఉల్లంఘించి కెమికల్ వెపన్స్‌ని ఉపయోగిస్తుందని అగ్రరాజ్యం అమెరికా ఆరోపించింది. ఉక్రెయిన్ సైనికులపై ఉక్కిరిబిక్కిరి చేసేలా విషయవాయువు క్లోరోపిక్రిన్‌ను రష్యా ఉపయోగిస్తున్నది అమెరికా పేర్కొంది. విషపూరితమైన రసాయనాల ఉపయోగం మంచిది కాదని ఉక్రెనియన్ దళాలను తరిమికొట్టడానికి, యుద్ధంలో వ్యూహాత్మక విజయం సాధించాలనే ఆలోచనతోనే వాటిని ఉపయోగిస్తుండవచ్చని పేర్కొంది. రసాయన ఆయుధాల నిషేధ సంస్థ ద్వారా క్లోరోపిక్రిన్‌ని నిషేధించింది. రష్యాలో క్లోరోపిక్రిన్‌తో పాటు సీఎస్, సీఎన్ వాయువులతో నింపిన గ్రెనేడ్‌లను సైతం వినియోగిస్తుందని ఉక్రెయిన్ సైన్యం ఆరోపించింది. విష రసాయనాల కారణంగా దాదాపు 500 మంది ఉక్రేనియన్ సైనికులు అస్వస్థతకు గురయ్యారని, ఓ సైనికుడు ఊపిరాడక మరణించాడని ఆరోపించింది. ఈ క్రమంలోనే అగ్రరాజ్యం అమెరికా వస్పందించింది. ఉక్రేనియన్ దళాలకు వ్యతిరేకంగా రష్యా క్లోరోపిక్రిన్ ఉ

➤రష్యాపై అమెరికా సంచలన ఆరోపణలు..!



పయోగించడంతో కెమికల్ వెపన్స్ కన్వెన్షన్-1993ని ఉల్లంఘించిందని ఆరోపించింది. క్లోరోపిక్రిన్ అనేది ఓ విషవాయువు. దీన్ని తొలిసారిగా ప్రపంచ యుద్ధంలో జర్మన్ దళాలు వినియోగించాయి. దీన్ని పీలిస్తే తీవ్ర అనారోగ్యానికి గురవుతారు. దీంతో 1993లో హేగ్ ఆధారిత సంస్థ ది ఆర్గనైజేషన్ ఫర్ ద ప్రొహిబిషన్ ఆఫ్ కెమికల్ వెపన్స్ దీన్ని నిషేధించారు. అనంతరం 193 దేశాలు క్లోరోపిక్రిన్ నిల్వలను ధ్వంసం చేశాయి. ఇదిలా ఉండగా.. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మొదలై రెండేళ్లు దాటింది. 2022 ఫిబ్రవరి 23-24 తేదీల మధ్య కీవ్‌తో పాటు చుట్ట పక్కల నగరాల్లో రష్యా వైమానిక దాడులు ప్రారంభించింది. రష్యా చేసిన ఈ దాడి ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. మరోవైపు ఉక్రెయిన్ కూడా ప్రతీకారం తీర్చుకోవడం ప్రారంభించింది. నాటో సభ్య దేశాలు ఉక్రెయిన్‌కు మద్దతుగా నిలిచాయి. అమెరికా, బ్రిటన్, పోలాండ్, ఫ్రాన్స్‌తో సహా అనేక దేశాలు యుద్ధానికి దూరంగా ఉంటూనే ఉక్రేయిన్‌కు సహాయం చేస్తుండగా.. మరోవైపు, చైనా, దక్షిణ కొరియా, ఇరాన్ తదితర దేశాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా రష్యాకు అండగా నిలుస్తున్నాయి. భారత్ మాత్రం రెండు దేశాల్లో ఏ పక్షం వహించకుండా.. యుద్ధాన్ని ముగించాలని భారత్ సూచించింది.

# 40 శాతం తగ్గిన హెచ్-1బీ లాటరీ దరఖాస్తులు

**అమెరికా, నేటిధాత్రి:** అమెరికా హెచ్-1బీ వీసా లాటరీ కోసం ఈ ఏడాది దాదాపు 40 శాతం తక్కువ దరఖాస్తులు వచ్చాయని యూఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ (యూఎస్‌సీఐఎస్) వెల్లడించింది. 2023లో 7,58,994 దరఖాస్తులు రాగా, ఈ ఏడాది 4,79,342 దరఖాస్తులు మాత్రమే వచ్చాయని తెలిపింది. కాగా, దరఖాస్తు చేసిన ఉద్యోగాల సంఖ్య మాత్రం దాదాపుగా గత ఏడాదితో సమానంగా ఉంది. ఇంతకుముందు హెచ్-1బీ లాటరీ కోసం మాన్యువల్‌గా దరఖాస్తు చేసుకునే పద్ధతి ఉండేది. తర్వాత ఎలక్ట్రానిక్ పద్ధతిని ప్రవేశపెట్టారు. అయితే, కొన్ని కంపెనీలు, వ్యక్తులు ఈ పద్ధతిని దుర్వినియోగం చేసి డుప్లికేట్ దరఖాస్తులు చేస్తున్నారని యూఎస్‌సీఐఎస్ గుర్తించింది. దీంతో ఈసారి ఒక్కరు ఒకే దరఖాస్తు చేసే విధానాన్ని అమలు చేసింది. దీంతో దరఖాస్తులు భారీగా తగ్గినట్టు భావిస్తున్నారు.



# బలరాం నాయక్ ని భారీ మెజారిటీతో గెలిపించాలి

➢మంత్రి సీతక్కతోనే ములుగు జిల్లా అభివృద్ధి సాధ్యం

➢సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి సాంబశివరెడ్డి



**మంగపేట, నేటిధాత్రి:** ఈనెల పదమూడవ తేదీన జరగనున్న సార్వత్రిక లోక్ సభ ఎన్నికల్లో మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచిన పోరిక బలరాం నాయక్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు గురువారం ఆయన మండలంలోని అకినేపల్లి మల్లారం గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ మోయుముద్దీన్ అధ్యక్షతన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మైలా జయరాం రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో సమావేశం నిర్వహించిన అనంతరం గ్రామంలో పంట పొలాల్లో వ్యవసాయ కూలీలతో సాంబశివరెడ్డి ప్రచారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ ములుగు జిల్లా అభివృద్ధి మంత్రి సీతక్కతోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఐదు గ్యారెంటీలను అమలు చేసిందని ఓటర్లకు వివరించారు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి మహిళకు సంవత్సరానికి లక్ష రూపాయలు ఉచిత ఆర్థిక సహాయంతో పాటు వ్యవసాయ పంటలకు కనీస మద్దతు ధర కోసం ప్రత్యేక చట్టం మరియు ప్రత్యేక పథకాలను ఇండియా ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికీ అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని ఆగస్టు పదిహేనవ తేదీ నాటికి రైతులకు రెండు లక్షల రుణమాఫీ ప్రభుత్వం చేస్తుందని సాంబశివరెడ్డి వివరించారు ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామిరెడ్డి జిల్లా నాయకులు పూజారి సురేంద్రబాబు అకినేపల్లి మల్లారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ మోయినుద్దీన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి నాగిరెడ్డి ధూళిపాల బాలకృష్ణ లక్కీ వెంకన్న కారుపోతుల నరసయ్య గౌడ్ చందర్లపాటి శ్రీను తుమ్మూరి రామిరెడ్డి సమ్మయ్య కటుకూరి శేషయ్య తొండపు సంజీవరెడ్డి నాసిరెడ్డి లక్ష్మారెడ్డి వెంకట్ రెడ్డి చెట్టుపల్లి రాజు నరసింహారావు రవి చౌదరి శ్రీధర్ ప్రేమ్ నాగుల రాంబాబు ఇనుముల నరసింహారావు పురిటి నాగసడాలు తిరుపతిరావు ప్రసాదు స్థానిక గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# సానియ ను సన్మానం చేసిన మునిసిపల్ పాలక వర్గం

**వనపర్తి, నేటిదాత్రి:**



లక్ష్యం, పట్టుదలతో చదువుకుంటే సమాజంలో గౌరవం పెరుగుతుందని వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, 19వ వార్డు కౌన్సిలర్ చంద్రకళ ఎల్ఐసి కృష్ణ యాదవ్ అన్నారు. వనపర్తి పట్టణంలోని చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీకి జేర్నలిస్ట్ నిరంజన్ కూతరు సానియా ఇంటర్ ఒకేషనల్ లో 1000/ 960 మార్కులతో వనపర్తి టౌన్ ఫస్ట్ ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా గురువారం వారు సానియాను వేరువేరుగా శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు వృత్తి విద్యను ఎంచుకోవడం ఎంతో మంచిదని, దీని వల్ల భవిష్యత్తులో ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఉద్యోగం, లేదా స్వయం ఉపాధిలో స్థిరపడవచ్చని అన్నారు. ప్రత్యేక శ్రద్ధతో చదువుకొని ఎంచుకున్న రంగానికి చేరుకోవాలని, అప్పుడే చదువు నేర్పిన గురువులకు, తల్లిదండ్రులకు మంచి పేరు వస్తుందని సూచించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి నాయక్, చీర్ల గోపి, ఎడవల్లి వీరప్ప తదితరులు పాల్గొన్నారు

# బిషప్ కార్డినల్ పూల అంటోనిని మర్యాదపూర్వకంగా కలిసిన బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్

**సికింద్రాబాద్, నేటిధాత్రి:**



పార్లమెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ హైదరాబాద్ అర్చి బిషప్ కార్డినల్ పూల అంటోనిని తెలంగాణ ఫుడ్స్ మాజీ చైర్మన్, సికింద్రాబాద్ అసెంబ్లీ ఇంఛార్జి మేడే రాజీవ్ సాగర్ తో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. సికింద్రాబాద్ బిషప్ హౌస్ కు చేరుకున్న పద్మారావు బిషప్ ను సత్కరించి పార్లమెంట్ ఎన్నికల్లో మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ గత పదేళ్లల్లో క్రిస్టియన్ల అభివృద్ధికి బీఆర్ఎస్ ఎంత కృషి చేసిందని తెలిపారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేరుకే 50 లేదా 100 మందితో క్రిస్మస్ ట్రీట్ ఇస్తే కేసీఆర్ అధికారికంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించి వేలాది మందికి క్రిస్మస్ కానుకలు అందజేసినట్లు వివరించారు. బడ్జెట్ లో కూడా క్రిస్టియన్లకు పెద్దపీట వేశారని గుర్తు చేశారు. క్రిస్టియన్ల సంక్షేమానికి బిఆర్ఎస్ పార్టీ కట్టుబడి ఉంటుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు అనంతరం బీఆర్ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ కు ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ క్యాథలిక్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ లియో లెవిస్, సీనియర్ క్యాథలిక్ నాయకులు జుడే రవి, మల్కాజ్ గిరి అల్ పాస్టర్స్ ఫెలోషిప్ చీఫ్ అడ్వైజర్ లియోనార్డ్ మైగర్, క్యాథలిక్ యూత్ నాయకులు జితేష్, కార్తీక్, డేవిడ్ పాల్గొన్నారు.

# రిజర్వేషన్ లను కల్పించిన పార్టీ బిజెపి పార్టీ

➢పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన బిజెపి

➢సిరిసిల్ల జిల్లా ఉంటుందా పోతుందా తెలపాలి

➢బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి

**రాజన్న సిరిసిల్ల, (నేటి ధాత్రి):**




గత అసెంబ్లీ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ బిజెపి ఒక్కటని ప్రచారం చేసి అధికారంలోకి వచ్చాం అని ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల్లో ఏ రకంగా అధికారం లోకి రావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ బిజెపి పార్టీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్ లను తొలగిస్తుందని ఒక అంశం తెర మీధకు తెస్తున్నారని ఆయన వాక్యాలను ఖండిస్తున్నామని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి అన్నారు. ఈ మేరకు సిరిసిల్లలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడుతూ బీసీ,ఎస్సి,ఎస్టి,మైనారిటీ రిజర్వేషన్ లతో పాటు ఓబీసీ లో వెనుకబడిన తరగతుల వారికి కూడా రిజర్వేషన్ లను కల్పించిన పార్టీ బిజెపి పార్టీ అని మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తుంచుకోవాలని అన్నారు. అధికారంలో ప్రజాప్రతినిధిగా ఏది పడితే అది మాట్లాడి చులకన కావద్దని సూచిస్తున్నామని అన్నారు. జిల్లాల తగ్గింపు చేస్తారని ప్రచారం జరుగుతోందని సిరిసిల్లలో ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో సిరిసిల్ల జిల్లా ఉంటుందా ఉండదా అని క్లారిటీ ఇప్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి, ధూమాల శ్రీకాంత్, వడ్నాల శేఖర్, పల్లికొండ నరసయ్య, దేవులపల్లి శ్రీనివాస్, పిల్లి రాజు, చొక్కి శ్రీనివాస్, వెలిచాల అభి, లింగంపల్లి రాము, వేముల ప్రవీణ్, బూర సందీప్, చక్కని మహేష్, వేముల నితిన్, గాజుల అనిల్, సామల సాయి, బిట్ల జాఫర్, బూట్ల సాగర్, నాగం కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# వేలాలలో బిజెపి పార్టీ ప్రచార కార్యక్రమం నిర్వహణ



**జైపూర్, నేటిధాత్రి:**

మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని వేలాల గ్రామంలో గురువారం రోజున మంచిర్యాల బిజెపి అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ రావు,జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్, పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ కి మద్దతుగా పార్లమెంట్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బీజేపీ పార్టీ నాయకులు పెద్దచేరువు పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి మే 13న జరిగే ఎన్నికలలో బీజేపీ పార్టీ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గోమాస శ్రీనివాస్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది. గత పదేళ్లుగా బిజెపి పార్టీ నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశాన్ని ఎంతో అభివృద్ధి దిశగా తీసుకెళుతుందని, ఈసారి కూడా తప్పకుండా ప్రజలు ఆదరించాలని కోరారు.ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ కమలం పువ్వు గుర్తుకే మన ఓటు వేస్తామని జై శ్రీరామ్ జై నరేంద్రమోడీ అంటూ నినాదాలు చేశారు.ఈ ప్రచార కార్యక్రమంలో వేలాల గ్రామ బీజేపీ పార్టీ నాయకులు కార్యకర్తలు,వేముల తిరుపతి గౌడ్ ప్యాగా లవకుమార, దుర్గం విజయ్, పంచిక మధు,ప్యాగా మొగిలి , ప్యాగా చందు, చకిలం ప్రవీణ్ , పుప్పాల మహేష్, ప్యాగా మహేష్,విష్ణు భక్తుల కార్తిక్, జాడి రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ రఘునాథపల్లి నూతన కార్యవర్గం ఎన్నిక







**రఘునాథపల్లి (జనగామ), నేటిధాత్రి:** లయన్స్ క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి స్టేషన్ అధ్యక్షుడు పండి శంకర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ మర్కాల యాదిరెడ్డి పర్యవేక్షణలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రానున్న జూలై నుంచి ప్రారంభం కానున్న నూతన లయన్ సంవత్సరానికి ఈ కార్యవర్గం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు అని 320ఎఫ్ జిల్లా గవర్నర్ కె.వెంకట్ రెడ్డి సూచనమేరకు ఈ ఎన్నిక జరిగినట్లు శంకర్ రెడ్డి తెలిపారు. క్లబ్ నూతన అధ్యక్షుడిగా లయన్ కందుల అనిల్ కుమార్ , కార్యదర్శిగా కరిమికొండ ప్రదీప్ కుమార్, కోశాధికారి గా కోళ్ళ రాజు గౌడ్ ఉపాధ్యక్షులు గా మినుముల శ్రీనివాస్ రెడ్డి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రానున్న సంవత్సరం 320 ఎఫ్ జిల్లా పరిధిలో రఘునాథపల్లి క్లబ్ నుండి జిల్లా స్థాయిలో రీజియన్ చైర్మన్ గా మర్కాల యాదిరెడ్డి, జోన్ చైర్మన్ గా కూరెళ్ళ ఉపేందర్ గుప్త కీ ఏక కాలంలో ప్రాతినిధ్యం లభించటం గర్వకారణం అని క్లబ్ అడ్మిన్ పూర్వ జోన్ చైర్మన్ లయన్ గంద్ర శ్రీకాంత్ అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సీనియర్ సభ్యులు శామిషెట్టి శంకరయ్య, ఇతర సభ్యులు లక్ష్మణ్, రవికుమార్, రహీం,కడారి శ్రీనివాస్, ముణిరాజ్, కరుణాకర్ ట్రెసారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మోడీ సభ విజయవంతం చేయాలని పిలుపు

➢బిబిజెపి చందుర్తి మండల అధ్యక్షుడు ఫోంచెట్టి రాకేష్



చందుర్తి, నేటిదాత్రి:

ఈనెల 8న వేములవాడకు మన భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన సందర్భంగా నాయకులు కార్యకర్తలు అభిమానులు అత్యధిక సంఖ్యలో తరలి రావాలని బిజెపి మండల అధ్యక్షుడు ఫోఃచెట్టి రాకేష్ పిలుపు నిచ్చారు చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని పురగిరి క్షత్రియ సంఘంలో ఏర్పాటు చేసిన బూతు స్థాయి సన్నిహిత సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 8న వేములవాడకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ పార్లమెంటు ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా వేములవాడ రాజన్న దర్శించుకొని అనంతరం అక్కడ ఏర్పాటు చేసే బహిరంగ సభలో ప్రసంగిస్తారని తెలిపారు నియోజకవర్గంతో పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తరలి రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు, భూత అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# కొప్పుల ఈశ్వర్ కు మద్దతుగా పలు గ్రామాల్లో బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారం!



**వెల్గటూర్, నేటిధాత్రి:**

పెద్ద పల్లి పార్లమెంట్ పరిధిలో ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కు ఓటు వేసి అభివృద్ధి కి పాటు పడండి అని గురువారం మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు వెల్గటూర్ మండలంలోని ముత్తునూర్ , జగదవ్ పేట గ్రామాల్లో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు . ఈ సందర్భంగా మండల అధ్యక్షులు చల్లూరి రామచందర్ గౌడ్ మాట్లాడుతూ కొప్పుల ఈశ్వర్ ముత్తునూర్ మరియు జగదేవ్ పేట గ్రామాలకు ఎంతో అభివృద్ధిని చేశారని,మనం తెలియక ఒక మంచి నాయకుడిని కోల్పోయాం అని పేర్కొన్నారు. ఈ మేరకు ముత్తునూర్ గ్రామానికి ఈశ్వర్ సీసీ రోడ్లు , ఫంక్షన్ హాళ్లు , స్మశాన వాటికలు ఇంకా ఎన్నెన్నో అభివృధి పనులు చేశారని గుర్తుచేశారు అలాగే జగదేవ్పేట గ్రామానికి కూడా ఎన్నో అభివృద్ధి పనులు చేశారన్నారు . ఈశ్వర్ అంటే ధర్మపురి నియోజకవర్గంలో తెలియని చిన్నా పెద్దా లేదు అని గుర్తుచేశారు. ఈ సందర్భంలోమండల నాయకులు అంత కలిసి ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్ లు అందజేసి మరోసారి కొప్పుల ఈశ్వర్ కారు గుర్తుకు ఓటు వేసి ప్రతి గ్రామం యొక్క అభివృద్ధికి పాటు పడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చల్లూరి రామచందర్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్, ఎంపీపీ కునమళ్ళ లక్ష్మి , ఎంపీటీసీలు భరత్ , మూగల సత్యం , తాజా మాజీ సర్పంచ్ లు అనుమాల తిరుపతి , గాగిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి , సంగ శ్రీధర్, కొప్పుల సురేష్, లక్కాకుల వేణు ,కొట్టి సురేందర్ ,సంతపూడి లక్ష్మణ్ , కొనింటి గంగయ్య ,గడ్డం మాధవరెడ్డి ,కోటగిరి తిరుపతి , గడ్డం తిరుపతి , సలాది ఆశీర్వాదం, గొల్ల విష్ణు , కుషనపెల్లి రాజేష్ , బోరే మహేష్ , కుషనపెల్లి రవి, కుషనపెల్లి రాజమ్మ , ఓల్లాల విజయలక్ష్మి ,కాల్వ శిరీష,తదితరులు పాల్గొన్నారు

# చిన్నపెండ్యాల గ్రామంలో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**చిల్పూర్ జనగామ, నేటిధాత్రి:**

అదొక పండుగ వాతావరణం ఎన్నో సంవత్సరాల తర్వాత చిన్ననాటి మిత్రులు,తమకు విద్యను బోధించిన గురువులుఒకే చోట కలవడం మరిచిపోలేని మధురానుభూతి,అలాంటి ఒక రోజు చిన్న పెండ్యాల గ్రామంలోని 2003-04సంవత్సరంలో కలిసి చదువుకున్న 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం చిన్న పెండ్యాల గ్రామంలోని బివైజి గార్డెన్ లో ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు కొన్ని సంవత్సరాలు గడిచిన తర్వాత ఒకే చోట చేరితమకు విద్యను బోధించిన గురువులతోపాటు చిన్ననాటి మిత్రులుఒకరికి ఒకరు కలుసుకొని వారి వారి బాగోగులు తెలుసుకొని ఆనందంగాగడిపారు. అనంతరం విద్యను బోధించిన గురువులను శాలువాలతో సన్మానించి మెమొంటోలను అందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బిక్షపతి , పురుషోత్తం,నరసయ్య , ఫణి మేడం, రామకృష్ణారెడ్డి, శ్రీనివాస్ సార్, తిరుపతిరెడ్డి , సుధాకర్ రెడ్డి, మహేందర్ రెడ్డి ,పద్మజ ,రాజారామ్, రమాదేవిలు పాల్గొని వాళ్ల విలువైన సందేశాన్ని పూర్వ విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్స్ దుబ్బాక రంజిత్ కుమార్ ,నాయిని రాజు, తాళ్లపల్లి క్రాంతికుమార్, కీర్తి భరత్ కుమార్, కన్నెబోయిన రమేష్, వేణుగోపాల్, మచ్చ రాజు,గడ్డమీది మహేందర్, జి జగన్,ఆర్ .రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల వల్ల అభివృద్ధి శూన్యం

♦దేశ శ్రేయస్సు బిజెపితోనే సాధ్యం.

♦దళిత దొర కడియం శ్రీహరి బిడ్డను ఓడిస్తాం..

♦మాజీ జెడ్పిటిసి గోరంట్ల బలరాం



**రఘునాథపల్లి(జనగామ), నేటిధాత్రి:**

బీఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీలతో అభివృద్ధి జరగదని దేశ శ్రేయస్సు బిజెపితోనే సాధ్యమని దళిత దొర కడియం శ్రీహరి బిడ్డను కచ్చితంగా ఓడిస్తామని స్టేషన్ఘన్పూర్ మాజీ జెడ్పిటిసి బిజెపి రాష్ట్ర నాయకులు గోరింటాల బలరాం అన్నారు గురువారం రఘునాథ్ పల్లి మండలం కాంచనపల్లి,నిడి గొండ గ్రామాల్లో జోరుగా ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బిజెపి కేంద్రంలో మరోసారి అధికారం చేపడితేనే భారతదేశం ఆర్థికంగా మూడో అభివృద్ధి చెందిన దేశంగా ఎదుగుతుందని సూచించారు గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి సాధించామని అభివృద్ధికి కారణం దేశ ప్రధాని నరేంద్ర మోడీ అని ఆయన అన్నారు కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు డిపాజిట్ కూడా తగ్గదని ఆయన అన్నారు. స్టేషన్ ఘనాపూర్ నియోజకవర్గంలో బిజెపికి మంచి ఆదరణ ఉందని ఆయన వివరించారు పల్లె పల్లెల్లో పార్టీకి విశేష స్పందన లభిస్తుందని ఆయన వివరించారు. ఈ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నేత బొజ్జ పెల్లి సుభాష్. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కావాటి ముత్యాలు యాదవ్ జిల్లా అధికార ప్రతినిధి మంద వెంకటేష్ యాదవ్. బీజేపీ మండలఅధ్యక్షులు పుప్పల వేణు సీనియర్ నాయకులు గాజుల సంపత్, వల్ల ఉపేందర్, రంజిత్,అంజనేయులు,అమృతం శ్రీనివాస్,రాఘవాచారి తదితరులు పాల్గొన్నారు.

# బస్వరాజ్ పల్లి గ్రామంలో మున్నూరు కాపు సంఘం అధ్యక్షునిగా జంగిలి చిన్న నర్సింగం



**గణపురం, నేటిధాత్రి:**

గణపురం మండలంలోని బస్వరాజుపల్లె గ్రామంలో మున్నూరు కాపు సంఘం మాజీ అధ్యక్షులు సింగం రాజేందర్ సైండ్ల చిన్న తిరుపతి వారి ఆధ్వర్యంలో నూతన అధ్యక్షులుగా జంగిలి చిన్న నర్సింగం ను ఏకగ్రీవంగా ఎన్నుకో వడం జరిగింది. ఉపాఅధ్యక్షులు గజే శ్రీనివాస్. గౌరవ ఉపాఅధ్యక్షుడు సెండ్ల రవి. ప్రధాన కార్యదర్శి మిట్ట కుమార్ క్యాషియర్ చింతకుంట్ల రాజు గౌరవ సలహాదారులు జంగిలి సుధాకర్ చింతకుంట్ల శ్రీనివాస్ సెండ్ల పెద్ద తిరుపతి సైండ్ల చిన్నతిరుపతి గౌరవ అధ్యక్షులు సైండ్ల సమ్మయ్య. సింగం కొమురయ్య. బాసని సమ్మయ్య. మున్నుకాపు సభ్యులు అందరూ కలిసి కమిటీని ఎన్నుకోవడం జరిగింది.




# దటీజ్ "కేసీఆర్"







# "కేసిఆర్" రాక...ఆ రెండు పార్టీలకు కాక!

**హైదరాబాద్,నేటిధాత్రి:** సింహం శ్వాస, గర్జన భయంకరమైనవి. కేసిఆర్ సింహ గర్జన ఎవరూ తట్టుకోలేనిది. కేసిఆర్ రాకతో జాతీయ పార్టీల శిబిరాలు కకావికలమౌతున్నాయి. ఊపిరాడకుండా పోతున్నాయి. ఎండా కాలంలో కూడా కేసిఆర్‌ను చూస్తే కాంగ్రెస్, బిజేపిలకు చలి జ్వరం వస్తోంది. ఇది బిఆర్‌ఎస్ శ్రేణులు అంటున్న మాట. ఒక్కసారి కేసిఆర్ రంగంలోకి దిగిన తర్వాత ఇతర పార్టీలకు తావుండదు. తెలంగాణ రాజకీయాల్లో చోటుండదు. నిజం చెప్పాలంటే కేసిఆర్ మాటలకు ఎప్పుడూ పదునెక్కువ. కేసిఆర్ చెప్పే మాటలుకు తెలంగాణ ప్రజల్లో క్రేజ్ ఎక్కువ. ఒక్కసారి కేసిఆర్ కనిపిస్తే చాలు... ఆయన మాట వినిపిస్తే చాలు అనుకునేవారు చాలా మంది వున్నారు. అది తెలంగాణలోనే కాదు, ప్రపంచ వ్యాప్తంగా ఎక్కడ తెలుగువాళ్లునా, అక్కడ కేసిఆర్ మాట్లాడుతుంటే వింటుంటారు. ఆయన మాటలను ఎంతో ఇష్టపడతారు. ఆయన చెప్పే మాటలు సావదానంగా వింటారు. ఆయన వాడే పంచాంగమంతా గ్రాంధికంలోనే వుంటుంది. కాని అవి ఊర మాస్‌కు కూడా మంచి కిక్కిస్తాయి. అందుకే ఆ మాటలను తట్టుకోలేక రాజకీయ పార్టీలు విలవిలలాడు తుంటాయి. నాయకులు కలవరపడుతుంటారు. ఇప్పుడు సరిగ్గా అదే జరుగుతోంది. ఎప్పుడో ఎప్రిప్ 5న కేసిఆర్ సిరిసిల్లలో చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్, బిజేపిలు ఎన్నికల కమీషన్‌కు పిర్యాధు చేశాయి. ముందూ వెనుక ఆలోచించుకోకుండా ఎన్నికల కమీషన్ 48 గంటల పాటు కేసిఆర్ ప్రచారం చేయొద్దని నోటీసులిచ్చింది. ఇది ఒక రకంగా కేసిఆర్‌కు ఎంతో మేలు చేసే అంశమే. అసలు తెలంగాణలో రాజకీయ ముఖచిత్రమేమిటో పూర్తిగా తెలుసుకునే అవకాశం ఏర్పడింది. ఎక్కడెక్కడ పార్టీకి కేసిఆర్ అవసరం ఎక్కువ వుంటుందో కూడా తెలుస్తుంది. తెలంగాణ ప్రజలకు కేసిఆర్ ఒక బలమే కాదు, బలహీనత కూడా...ఎందుకంటే కేసిఆర్ మాటలు వినికుండా తెలంగాణ ప్రజలు ఎక్కువ కాలం వుండలేదు. కేసిఆర్‌ను చూడకుండా ఎక్కువ కాలం ఓపిక పట్టలేరు. అందుకే కేసిఆర్ ప్రజల్లోకి వస్తున్నాడంటే ప్రజలు తండోపతండాలు వస్తున్నారు. చీమల దండులాగా రోడ్ల నిండా నిండుతున్నారు. కేసిఆర్ బస్సుయాత్ర సాగుతున్న ప్రాంతాలను చుట్టు ముడుతున్నారు. ఎక్కడికక్కడ స్వచ్ఛందంగా జనం కేసిఆర్ ను చూడాలని వస్తున్నారు. ఆయన మాటలు వినాలని మండుటెండలను సైతం లెక్క చేయడంలేదు. ఆయన కోసం గంటలు గంటలు ఎదురు చూస్తున్నారు. కేసిఆర్ రోడ్ షోల వెంట పరుగులు తీస్తున్నారు. నాలుగు కూడళ్లలోసభలు పెడితే, చెట్లెక్కి కూర్చుంటున్నారు. ఇండ్లపైకెక్కి చూస్తున్నారు. కేసిఆర్‌ను చూసి పరవశంతో ఊగిపోతున్నారు. కేసిఆర్ మళ్లీ రావాలని ఆగకుండా నినాదాలు చేస్తున్నారు. కేసిఆర్‌కు కొండంత బలాన్నిస్తున్నారు. ఇది చూసిన కాంగ్రెస్‌కు ముచ్చెమటలు పడుతున్నాయి. బిజేపికి కాళ్లూ చేతులు వణుకుతున్నాయి. ఏం చేయాలో పాలుపోకుండా కేసిఆర్ మీద పిర్యాధు చేశాయి. ఒక్కగంటైనా సరే కేసిఆర్ మాట వినపడకుండా చేస్తే ప్రజలు మా గురించి ఆలోచిస్తారేమో? అన్న ఆశతో కాంగ్రెస్,బిజేపి లున్నాయి. అంతగా ప్రజలను ప్రభావితం చేస్తున్న ఏకైక నాయకుడు కేసిఆర్.

## పార్లమెంటు ఎన్నికలను కేసిఆర్ ప్రతిష్టాత్మకంగా తీసుకుంటాడని కాంగ్రెస్, బిజేపిలు ఊహించలేదు.

బిఆర్‌ఎస్ నాయకులను లాక్కుంటే కేసిఆర్ డైలమాలో పడతాడనుకున్నారు. కేసిఆర్‌ను డిఫెన్స్‌లో పడేసి, తేరుకునే లోపు దెబ్బ కొట్టాలని కాంగ్రెస్, బిజేపిలు చూశాయి. కాని కేసిఆర్ ఛరిష్మా ముందు ఎలాంటి కుప్పిగంతులు పనిచేయవని కాంగ్రెస్, బిజేపిలు తెలుసుకోలేకపోయాయి. ఇప్పుడేం చేయాలో అర్ధం కాక తలలు పట్టుకుంటున్నాయి. గత కొంత కాలం క్రితం వరకు అటు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఇటు బిజేపి నేతలు కేసిఆర్‌ను రా..రమ్మంటూ పిలిచాయి. కేసిఆర్ అసెంబ్లీకి రావడంలేదు. ప్రజలకు కనిపించడం లేదు. టివిల్లో కూర్చుంటున్నాడు? అంటూ ఏద్దేవా చేశాయి. కేసిఆర్ మౌనం కూడా ఒక ప్రళయం లాంటిదని నేటిధాత్రి గతంలోనే చెప్పింది. కేసిఆర్ మౌనంగా వున్నారంటే రాజకీయ సునామీ సృష్టించినట్లే అన్నది నేటి ధాత్రి స్పష్టంగా చెప్పింది. అయినా కాంగ్రెస్, బిజేపిలు రెచ్చగొట్టాయి. ఇప్పుడు ఆయన బైటకొస్తే తట్టుకోలేకపోతున్నాయి. కేసిఆర్ చాణక్యం తెలిసినా, ఆయనను తక్కువ అంచనా వేశారు. ఓడిపోయిన తర్వాత కేసిఆర్ అంతర్మధనంలో వుంటారు. జనంలోకి రావాలంటే ఇబ్బందిపడతారు. ఆయనకు ఆత్మాభిమానం ఎక్కువ. అందుకే బైటకు రాకపోవచ్చు..అంటూ ఏదేదో ఊహించుకున్నారు. నిజానికి తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకే కేసిఆర్. అలాంటప్పుడు ప్రజలు ఇబ్బందులు పడుతుంటే చూస్తూ వుంటాడా? సమస్యలు ఎదుర్కొంటుంటే నాకెందుకులే అనుకుంటాడా? మంచినీటికి సైతం విలవిలలాడుతుంటే కేసిఆర్ మౌనంగా వుండగలరా? బైటకు వచ్చి గర్జించకుండా వుంటారా? ఆ మాత్రం అవగాహన లేకుండా కాంగ్రెస్, బిజేపిలు అనవసరంగా కేసిఆర్‌ను ఉచ్చులోకి లాగుతున్నామనుకున్నాయి. కాని పద్మవ్యూహంలో ఆ పార్టీలే చిక్కుకుంటాయని ఊహించలేపోయాయి. కేసిఆర్ రేపే సుడిగుండాలు, కాంగ్రెస్, బిజేపిల రాజకీయ పునాదుల పెలికిస్తాయని అనుకోలేదు.

## ఇదిలా వుంటే కేసిఆర్ బైటకు వస్తే ఎలాంటి రాజకీయ సునామీ వస్తుందో..అందరికీ తెలుసు.

ఎక్కడ మత మనుగడ ప్రశ్నార్ధకమౌతుందో అని ఆందోళనలో పచ్చ ఛానళ్లు కేసిఆర్ మీద విషాన్ని చిమ్ముతున్నాయి. అసలు కేసిఆర్ రోడ్ షోలకు జనమే రావడం లేదంటూ సొల్లు పురాణాలు వల్లిస్తున్నాయి. దానికి తోడు పదేళ్లగా మీడియా ముందుకు రావడానికి జంకిన ఓ మీడియా వ్యాపార వేత్త బాస్‌ఈస్ బ్యాక్ అని తెరమీద వచ్చాడు. తెలంగాణ బాస్ కేసిఆర్ మీద విషం చిమ్మే ఎత్తుగడ వేశాడు. ఓ వైపు ఆంధ్ర ప్రదేశ్‌లో అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలు కలిసి జరుగుతుంటే అక్కడి ఎన్నికల మీద పట్టింపు లేదు. కాని ఆ వ్యక్తికి తెలంగాణ మీద పుటుక్కున ఆసక్తి పుట్టుకొచ్చింది. తెలంగాణలో సర్వే పేరుతో జాతీయ పార్టీలకు భజన చేసేందుకు వచ్చాడు. తన వెనుకటి బుద్ధి చూపించుకున్నాడు. తెలంగాణలో రైతు సమస్యలు పట్టలేదు. రైతులకు ఈ సారి సరిగ్గా నీళ్లందలేదు. తెలంగాణ భూగర్భ జాలాలు ఎండిపోయాయి. పదేళ్లపాటు రెప్పపాటు కరంటును అనుభవించాడు. ఇప్పుడు మళ్లీ కరంటు కోతలు చూస్తున్నాడు. కాని దానిపై వార్తలు ప్రసారం చేయడానికి వెనుకాడుతున్నాడు. ప్రజలు ఉక్కపోతలను భరించేందుకు సిద్దంగా వుందనుకున్నాడో ఏమో! కరంటు కోతలను ప్రజలు స్వీకరిస్తున్నట్లుగా సీమాంధ్ర మీడియా పైత్యం కనిపిస్తోంది. అందుకే తెలంగాణలో పార్లమెంటు ఎన్నికల్లో జాతీయ పార్టీలకు అనుకూలమంటూ వాళ్లు వేసుకున్న లెక్కలు చెబుతున్నారు. జనం వేసుకుంటున్న లెక్కలను ఏమార్చే ప్రయత్నం చేస్తున్నారు. ఓ వైపు కేసిఆర్ బస్సు యాత్ర ప్రభంజనంలా సాగుతోంది. జనమంతా కేసిఆర్‌ను కీర్తిస్తున్నారు. పదేళ్ల కాలాన్ని గుర్తు చేసుకుంటున్నారు. ఐదునెలల్లోనే యాభై ఏళ్ల గోస కాంగ్రెస్ చూపిస్తుందని పల్లెల్లో ప్రజలు మాట్లాడుకుంటున్నారు. ఇవి మాత్రం సీమాంధ్ర మీడియాకు కనిపించడం లేదు.

## కాంగ్రెస్ పార్టీ నోటికొచ్చినట్లు చెప్పిన అబద్దాలను చెప్పింది.

వాటిని నమ్మినందుకు ఇంత మోసపోతామని అనుకోలేదని పల్లె జనం గొంతెత్తుతున్నారు. కాంగ్రెస్‌ను తిడుతున్నారు. బిజేపిని తూర్పారపడుతున్నారు. కేసిఆర్‌కు జై కొడుతున్నారు. కేసిఆర్‌కు జేజేలు పలుకుతున్నారు. ఇది సీమాంధ్ర మీడియా సహించలేకపోతోంది. జీర్ణించుకోలేకపోతోంది. ఎలాగైనా బిఆర్‌ఎస్ తక్కువ చేసేందుకు పడరాని పాట్లు పడుతోంది. తిన్నింటి వాసాలు లెక్కపెడుతోంది. తెలంగాణ మీద మళ్లీ విషం కక్కుతోంది. తెలంగాణ ప్రజలు ఎంత చైతన్యవంతులో తెలుసు. అయినా సీమాంధ్ర మీడియా మళ్లీ మేకవన్నె పులి వేషం వేస్తోంది. కాంగ్రెస్ చెప్పిన అబద్దాలు నిండిన కొన్ని హామీలు ప్రజలను ఆకర్షించాయి. దాంతో ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గారు. అంతే తప్ప కేసిఆర్‌ను కాదనుకోలేదు. కేసిఆర్ పాలన వద్దనుకోలేదు. కాని కేసిఆర్ మాత్రమే తెలంగాణను బాగు చేయగలడు. కేసిఆర్ మాత్రమే తెలంగణను కాపాడగలడు. కేసిఆర్ మాత్రమే తెలంగాణ ప్రయోజనాల కోసం పాకులాడగలడు. కేసిఆర్ మాత్రమే తెలంగాణ ప్రగతిని కాంక్షిస్తాడు. తెలంగాణను అభివృద్ధి పధంలో నడుపుతాడు. దేశంలోనే తెలంగాణను అగ్రస్ధానంలో నిలుపుతాడు. ఇది మళ్లీ ప్రజలు తెలుసుకున్నారు. కేసిఆర్ రోడ్‌షోలకు బ్రహ్మరథం పడుతున్నారు. చిన్నా,చితక, ముసలీ, ముతక అందరూ కేసిఆర్‌ను చూసేందుకు ఎగబడుతున్నారు. జై కేసిఆర్,జైజై కేసిఆర్ అని దిక్కులు పిక్కటిల్లేలా జేజేలు పలుకుతున్నారు. దటీజ్ పవర్ ఆఫ్ కేసిఆర్. దటీజ్ వాల్ ఆఫ్ తెలంగాణ కేసిఆర్. కేసిఆర్ బ్రాండ్ ఆఫ్ తెలంగాణ...

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్ స్కాన్ చేయ్యండి

- ఎండా కాలంలో ఆ రెండు పార్టీలకు చలి జ్వరం!
- కేసీఆర్ రాకతో పట్టుకున్న భయం!
- కేసీఆర్ ఉక్కపోతను భరించలేని దైన్యం!
- తేమ ఉనికి ప్రశ్నార్థకమని రెండు పార్టీల ఆగమాగం!
- ఈసీతో నోటీసులకు ఒక్కటైన రాజకీయ విజాతి ద్వయం.
- సందిట్లో సీమాంధ్ర మీడియా సడే మియా!
- తెలంగాణ మీద సీమాంధ్ర మీడియా అక్కసు!
- తెలంగాణపై మళ్ళీ పచ్చ మీడియా చిచ్చు?
- తెలంగాణ రాజకీయాలలో అస్థిరతే ఉచ్చు?
- ఎన్నికల సంఘం అత్యుత్సాహం?
- కేసీఆర్ ప్రచారంపై నిషేదం!
- ఓ కులాన్ని కించపర్చిన వ్యక్తి అసభ్యతపై కేసీఆర్ ప్రశ్నస్తే తప్పా?
- సీఎం. రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సబబా?
- మళ్లీ పచ్చ మీడియా పిచ్చి వేషాలు?
- కేసీఆర్ భాష మీద అవాకులు చెవాకులు?
- తెలంగాణలో ప్రీ పోల్ సర్వేల పేరుతో మభ్యపెట్టడాలు?
- ఇంత కాలం ముఖం లేని వాళ్లు కూడా వస్తున్నారు?
- తమ రాజకీయ అజ్ఞానాన్ని ప్రదర్శిస్తున్నారు?
- బీఆర్ఎస్ బలపడడం వారికి ఇష్టం లేదు?
- బీఆర్ఎస్ పుంజుకుంటే వారి పప్పులుడకవు?
- ఇంత కాలం కలుగులో దాక్కున్న ఎలుకలు కూడా తోకలెత్తుతున్నాయి?
- తెలంగాణ ప్రజల చైతన్యం ఒక ప్రభంజనం.. దానికి కేసీఆర్ రాజకీయం తోడైతే విశ్వరూపం.
- నమ్మించి మోసం చేసిన వారికి ఈ ఎన్నికలలో తప్పదు గుణపాఠం!

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999